వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 22, నవంబర్, 2022 16 పేజీలు

## సహకారం ద్వారానే గౌరవం పెరుగుతుంది



రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి 16లో..

# భూగర్భ జలాలు.. పుష్కలం



2 లో..

- నిండు కుండలా చెరువులు, కుంటలు
- వ్యవసాయ బావుల్లో పై పైకి జలాలు
- పూర్వ వైభవం దిశగా నీటి వనరులు
- పెరిగిన భూగర్భ జలాలు

ప్రభాతవార్త, ప్రతినిధి, నల్లగొండ: ఈ సీజన్‌లో కురిసిన భారీ వర్షాలకు నిండు కుండలా చెరువులు, కుంటలు తయారైయ్యాయి. వీటిలో నీరు పుష్కరలంగా ఉండడంతో వ్యవసాయ బావుల్లోకి భూగర్భ జలాలు పై పైకి వచ్చాయి. దీంతో వ్యవసాయ రంగానికి సాగు నీటి కొరత తీరింది. మెట్టప్రాంతంలో భూగర్భ జలాలు పెరగడంతో రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. వ్యవసాయ బావులు, బోరు బావుల పై ఆదారపడి సాగు చేసే రైతులకు వరంగా మారాయి. గ్రామాల్లోని చెరువులు,కుంటలు నీటి మట్టం పెరిగినాయి. దీంతో యాసంగి సాగుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు. సాగుకు నీరు సంవృద్ధిగా ఉండడంతో వరి పంట సాగుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

## తెలంగాణకు కేసీఆర్ చేసిందేమి లేదు

- వైఎస్ఆర్ పథకాలు ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నాయి
- అలాంటి పథకాలు రావాలంటే వైఎస్ఆర్ టిపిని ఆదరించాలి
- వైఎస్ఆర్ టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



16లో..

రేగొండ, నవంబర్ 21, ప్రభాతవార్త
ముఖ్యమంత్రిగా రెండు సార్లు గెలిచి ఎనిమిది సంవత్సరాల పూర్తి చేసుకున్న కేసీఆర్ తెలంగాణకు చేసిందేమి లేదని వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్థానం పాదయాత్రలో భాగంగా 3300కిలోమీటర్లు పాదయాత్ర చేసి రేగొండ మండలానికి వచ్చిన సందర్భంగా మండలంలోని రూపిరెడ్డిపల్లి గ్రామంలో పాదయాత్ర ప్రారంభించారు. రూపురెడ్డిపల్లి శివారులోని చలువాగు నుండి మడుత్తపల్లి వరకు పాదయాత్ర సాగింది.

## గ్రంధాలయంలో వసతులను సింగరేణి సహకారంతో కల్పిస్తాం



16లో..

భూపాలపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త
గ్రందాలయంలో ఉండే పుస్తకాలు చదివితే ప్రపంచంలో ఉండే అన్ని విషయాలను తెలుసుకోగలుగుతామని అందుకే ప్రతి రోజు కొంత సమయంను పుస్తక పఠనం చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. 55వ జాతీయ గ్రందాలయ వారోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని మైనార్టీ జూనియర్ కాలేజీలో జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ అద్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రతీ ఒక్కరికి ఓటుహక్కు కల్పించాలనే లక్ష్యంతో ముందుకుసాగాలి



16లో..

ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :
18ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటుహక్కు కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు సాగాలని జాయింట్ సీఈవో రవికిరణ్ తెలిపారు. ఇంజనీరింగ్ ఇంటర్మీడియట్, ఫార్మసి, డిగ్రీ కాలేజ్‌లలో స్వీప్ ద్వారా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు ఏర్పాటుచేసి 18సంవత్సరాలు నిండిన విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించి అర్హులైన ప్రతీ ఒక్కరికి ఓటుహక్కుల కల్పించేలా చర్యలు చేపట్టాలని రవికిరణ్ తెలిపారు. ఈసందర్భంగా సీఈవో రవికిరణ్ ఆన్‌లైన్ ద్వారా ఓటరు నమోదుకు ఆసక్తి చూపేలా అధికారులు కృషిచేయాలన్నారు.

# రైతును రాజును చేయడమే కేసీఆర్ ధ్యేయం



ఎంపీపీ కళావతి

**సంగెం, నవంబర్ 21, ప్రభాతవార్త**

రైతును రాజును చేయడమే కేసీఆర్ ధ్యేయమని సంగెం ఎంపీపీ కందకట్ల కళావతి అన్నారు. షాపూర్ గ్రామంలో సంగెం మండల పరిధిలోని షాపూర్ గ్రామంలో ఎఫ్ఎస్ఎస్ఎసీ కాపుల కనపర్తి ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలోని సాయిబాబ యూఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లోహిత గ్రామాల్లో ఎంపీపీ కందకట్ల కళావతి జడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి వరిధాన్య కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి ఎంపీపీ మాట్లాడుతూ రైతును రాజునుచేసే నేపధ్యంలోనే రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తూ ప్రత్యేకించి రైతు కోసమే సంక్షేమ పథకాల్లో భాగంగా రైతుబంధు దళారీ వ్యవస్థ రూపుమాపడానికి రైతుల కళ్లాల వద్దకే కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు గావించిన ఘతన కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. ఏ గ్రేడ్ ధర. రూ. 2060, సాధారణ రకము ధర రూ. 2040లు ఉంటుందని ధాన్యాన్ని శుద్ధి చేసి తేమశాతం 17శాతం లోపుండాలని తెలిపారు. జడ్పీటీసీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతిగా వెన్నంటి ఉంటూ రైతుల బాగు కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక శ్రామికుడిలాగే సేవచేస్తున్నాడన్నారు. ఇది మింగుడుపడని ప్రతి పక్షాలు రైతును అడ్డుపెట్టుకొని కుయుక్తులు పొందుతున్నారని వారు ఎన్ని ఎత్తుగడలు వేసిన చిత్తైపోతారన్నారు. రైతులు ఆధార్‌కార్డ్ బ్యాంక్ ఖాతాపాస్‌బుక్ పట్టాపాస్‌బుక్ జిరాక్స్‌లు కౌలే దానేలే భూ యజమాని యొక్క ఆధార్ కార్డుతో సహా జిరాక్సులు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుక్కమల్లయ్య సంగెం మండల రైతు సమితి అధ్యక్షులు కందకట్ల నరహరీ, సొసైటీ చైర్మన్ దొమ్మడి సంపత్ గౌడ్, గ్రేన్‌మార్కెట్ డైరెక్టర్ పి. సారంగపాణి, ఎంపీటీసీ ఎస్ బాలకృష్ణ స్థానిక సర్పంచ్‌లు, సట్ల రాజు,జ్యోతి జగన్‌మోహన్ రావు, ఎంపీటీసీ దుర్గారావు, ఏపీఎం డి. కిషన్, వ్యవసాయ అధికారి సీహెచ్ యాకయ్య, సీసీలు కృష్ణమూర్తి, స్వరూపరాణి, బి.సురేష్ గ్రామ రైతు సమన్వయ అధ్యక్షులు రాజేశ్వర్‌రావు, ఏఈఓ భారతి, ఆర్‌ఐ శారద, వీఓఏలు ఉమాదేవి, సిఆర్‌పి బాగ్యలక్ష్మి, రమ రజిత, సుధారాణి, తదితర మహిళా రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉండాలి

**విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి**

**మణుగూరు ప్రభుత్వ ఐటీఐను**

**సందర్శించిన రేగా**



*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్21:*

విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని, ఇష్టపడి ఒక లక్ష్యంతో చదువుకోవాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ప్రభుత్వ ఐటీఐని సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఐటీఐని అన్ని రకాలుగా అభివృద్ది చేస్తానన్నారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడలు, సాంసృతిక కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని రాణించాలన్నారు. ఐటీఐ గ్రౌండ్‌ను అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతానని, క్రీడలకు అవసరమైన సామాగ్రిని అందజేస్తానని అన్నారు. తొలుత ఐటీఐ ప్రిన్సిపల్ బడుగు ప్రభాకర్ ప్రభుత్వ విప్‌కు స్వాగతం పలికి పూల గుచ్ఛం అందజేశారు. విద్యార్థులకు ఆర్వోఆర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, డ్రైవింగ్ ట్రాక్ నిర్మాణం చేయాలని, ప్రహరి గోడ నిర్మించాలని, అవసరమైన ఫర్మీచర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ రేగా కాంతారావును కోరారు. అన్నింటిని పరిశీలించి పరిష్కరించేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల, పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, సర్పంచి జంపేశ్వరీ, ఎంపీటీసీ కోటేశ్వరరావు, మండల, పట్టణ టీఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి యాదగిరిగౌడ్, కలగూర శంకర్, కత్తి రాము, కుంట లక్ష్మణ్, రమణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# తుమ్మలకు ప్రభుత్వ విప్ రేగా తేనీటి విందు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్21:*

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తేనీటి విందు ఇచ్చారు. అనంతరం పూలగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదారాబాద్ నుండి వరంగల్ మీదుగా సత్తుపల్లి వెళ్తూ మార్గమధ్యలో మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు విచ్చేయడంతో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు స్వాగతం పలికి తేనీటి విందు ఏర్పాటు చేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అందరం కలిసి కట్టుగా గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. ప్రతి ఒక్కరు పార్టీ కోసం శ్రమించాలన్నారు. అన్ని నియోజకవర్గాలు గెలుపే లక్ష్యంగా జిల్లా అధ్యక్షులుతోపాటు అందరం కృషి చేయాలని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని నియోజక వర్గాలను గెలిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, బూర్గంపాడు జడ్పీటీసీలు పోశం నర్సింహారావు, కామిరెడ్డి శ్రీలత, మణుగూరు మండల, పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, కుర్రి నాగేశ్వరరావు, కొలేటి భవానీ శంకర్, వట్టం రాంబాబు, రమణారెడ్డి, శ్రీనివాసరావు, రాంకొండారెడ్డి, సోమయ్య, యాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణకు కేసీఆర్ చేసిందేమీ లేదు

(మొదటి పేజీ తరువాయి..)

ఈసందర్భంగా షర్మిల మాట్లాడుతూ..వైఎస్ఆర్ తెలంగాణలో 44లక్షల ఇండ్లు కట్టించారని, వృద్ధాప్య ఫెన్షన్, ఆరోగ్యశ్రీ, 108, 104వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజల కోసమే పని చేశారని గుర్తు చేశారు. ఫీజు రియింబర్స్‌మెంట్ పథకం ప్రవేశపెట్టి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు నాంది పలికిన ఘనత వైయస్సార్‌దేనని కొనియాడారు. వైఎస్ఆర్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు వెళ్లాయని అలాంటి రోజులు మళ్లీ రావాలని వైఎస్ఆర్ టిపిని ఏర్పాటు చేశామని తెలిపారు. రాజశేఖర్‌రెడ్డి సంక్షేమ పథకాలు తెలంగాణలో మళ్లీ రావాలంటే వైఎస్ఆర్ టిపిని ఆదరించాలని అన్నారు. రెండు సార్లు ప్రభుత్వం చేపట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణకు చేసిందేమి లేదని ఆరోపించారు. నిధులు నియమకాల పేరుతో తెలంగాణను దోచుకుతింటున్నాడని ఆరోపించారు. ఈప్రాంతంలో నిధులు దోచుకోవడానికే కొంతమంది టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజేపి ప్రజాప్రతినిధులు పని చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణలో వైయస్సార్ తెలంగాణ పార్టీ జెండా ఎగుర వేయడానికి అందరూ సహకరాం కావాలని, అందరూ ఆదరించాలని అన్నారు. పాదయాత్రలో భాగంగా కూలీలను, హమాలీలను కలిసి మాట్లాడారు. చిన్న పిల్లలను ఎత్తుకొని అందరినీ ఉల్లాసపరిచారు. ఈకార్యక్రమంలో వైఎసనఆర్ టిపి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అప్పం కిషన్, నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛసర్వేక్షన్‌లో భాగంగా వ్యాసరచన పోటీలు



**జనగామ టౌన్, నవంబరు21 ప్రభాతవార్త :**

స్వచ్ఛ సర్వేక్షన్ 2023 కార్యక్రమంలో భాగంగా సోమవారం జనగామ పట్టణంలోని అరబిందో హైస్కూల్‌లో స్వచ్ఛ సర్వేక్షన్-2023పై వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ కాంపిటీషన్, డ్రామా కాంపిటీషన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ జె.రజిత పాల్గొని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రభాకర్‌రెడ్డి, ఇన్‌చార్జి సానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లిగారి మధు, మెప్మా పీడీ హర్షవర్ధన్, వాణిశ్రీ, టీఎంసీ రాజేందర్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విభాగం నుండి నడపబడుతున్న పనులు ఆమోదయోగ్యంగా జరగాలి

**భద్రాచలం ప్రభాతవార్త:**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏజెన్సీ గ్రామాలలో ఇంజనీరింగ్ విభాగం నుండి నడపబడుతున్న పనులు ఆమోదయోగ్యంగా జరగాలని ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం తన చాంబర్లో ఇంజనీరింగ్ అధికారులతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా ఆశ్రమ పాఠశాల, గురుకులాలకు సంబంధించిన అన్ని పనులు విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాల ఉండే విధంగా చూడాలని, చలికాలం నడుస్తున్నందున ప్రతి పాఠశాలల్లో విషపూరితమైన క్రిమికీటకాలు వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి చిన్న చిన్న మరమత్తులు ఉన్న వెంటనే చేయించాలని ఆదిశగా డిఇలు, ఏఈలు వారి పరిధిలో ఉన్న పాఠశాలను ప్రతిరోజు పర్యవేక్షించి ఉపాధ్యాయులు సూచించిన విధంగా ఎక్కడ మరమ్మతులు ఉన్నా వెంటనే రిపేర్లు చేయించాలని ఆయన అన్నారు. ఇంజనీరింగ్ శాఖ సంబంధించిన పనుల విషయంలో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూడవలసిన బాధ్యత మన పైన ఉందని, అందరం మన పనులు సక్రమంగా నిర్వహించి ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న గిరిజనులకు పాఠశాలకు సంబంధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అలాగే ఆ గ్రామంలోని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ శంకర్రావు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డీఈ రాములు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లు గొడవల్లో
# తలదూర్చ కూడదు

**మట్వాడా ఇన్స్‌పెక్టర్ సిహెచ్.రమేష్**

*వరంగల్ క్రైం ప్రభాతవార్త నవంబర్21:*



వరంగల్ డివిజన్ మట్వాడా పోలీస్ స్టేషన్ పరిదిలోని రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని మట్వాడా ఇన్స్‌పెక్టర్ సిహెచ్.రమేష్ మెచ్చరించారు. సోమవారం రెగ్యూలర్ కౌన్సిల్‌లో భాగంగా స్టేషన్ పరిదిలోని రౌడీషీటర్లతో సమావేషం నిర్వహించి వారి జీవన విధానం అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్బంగా సిఐ మాట్లాడుతూ రౌడీ షీటర్లు ఎలాంటి భూదగాదాల్లో, గొడవల్లో తలదూర్చ కూడదని, ఎక్కడైనా శాంతి భద్రతలకు విగాదం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దినసరి చర్యలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకోవాలని సత్ప్రవరనతనతో నడుచుకుంటే రౌడీ షీట్ తొలిగిపోయే అవకాశం ఉంటుందని ఎప్పుడు కౌన్సిలింగ్ ఏర్పాటు చేసినా ఖచ్చితంగా హాజరు కావాలని సూచించారు. కౌన్సిలింగ్‌కు రాని వారిపై చర్యలు తీసుకుంటామని, అనివార్య కారనాల వలన కాకుండా కావాలని తప్పిస్తే తప్పకుండా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో స్టేషన్ ఎస్సైలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కె.వి.కె ఆద్వర్యంలో
# ప్రపంచ మత్స్యదినోత్సవం

**శాస్త్రవేత్త దాక్టర్ రాజన్న**

*మాముసూర్ ప్రభాతవార్త నవంబర్21:*



ఖిలావరంగల్ మండలం మామునూర్‌లో ప్రపంచ మత్స్యదినోత్సవం సంధర్బంగా పి.వి నరసింహరావు తెలంగాణ పశువైధ్య విశ్వవిధ్యాలయంలో కృషి విజ్ఞాన కేంద్రంలో కె.వి.కె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.శాస్త్రవేత్త దాక్టర్ రాజన్న ఆద్వర్యంలో ప్రపంచ మత్స్య దినోతన్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆయన మాటాలడుతూ ఆహర రంగాల్లో చేపల ప్రాముజక్యతను వాటి సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను వాటి ద్వారా లబ్ది పొందాలంటే మధ్య ధలారులు వ్యవస్తను రూపు మాపాలని అన్నారు. సహాకార సంఘాల ద్వారా క్రయ విక్రయాలు జరుపుకోవాలని, చేపల పోషక విలువలు సమీకృత రంగం మెరుగు పరుచు కోవాలని అన్నారు. యాజమాన్య పద్దతులపై నీరు, మేత, ఆరోగ్యం శీతాకాలంలో చేపలు చెరువులో పట్టాల్సిన జాగ్రత్తలు మత్యకార రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్తలు డా.సౌమ్య, డా.అరుణ, జ్యోతి, రాజు, శశాంక్, సియా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో నాగారం వీఆర్ఏ బాబు మృతి

*నెక్కొండ, నవంబర్ 21, ప్రభాతవార్త*



నెక్కొండ మండలంలోని నాగారం గ్రామ రెవిన్యూ అసిస్టెంట్ తెప్ప బాబు(29) అనారోగ్య కారణంతో సోమవారం సాయంత్రం మృతిచెందాడు. బాబు అనారోగ్యంతో గత రెండు రోజుల క్రితం హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నాగారం వీఆర్ఏ అకాల మృతిపట్ల నెకొ ్కండ తహసీల్దార్ డీఎస్ వెంకన్న, డిప్యూటి తహసీల్దార్ రాజకుమారి, రెవిన్యూ సిబ్బంది ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతుడికి భార్య నవీన, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

## ట్రాఫిక్ నియమాలు ఉల్లంగన
# చట్టరీత్య నేరం

**పాఠశాల విధ్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన**

**వరంగల్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ జి.బాబులాల్**

*వరంగల్ క్రై ప్రభాతవార్త నవంబర్21:*



వాహనాలు డిపే ట్రాఫిక్ నియమాలు పాటించకుంటే చట్టరీత్య నేరమని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ జి.బాబులాల్ అన్నారు. సోమవారం వరంగల్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాల విధ్యార్థులు 300 వందల మంది విధ్యార్థులతో కలిసి ట్రాఫిక్ నగరంలోని తిలక్ రోడ్‌నుండి కాశిబుగ్గ వరకు హెల్మెట్ దరించని వామన దారులకు స్కూల్ పిల్లలతో గులాబి పుష్పాలు ఇచ్చి హెల్మెటన దరించాలని చెప్తూ వినూత్న అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో యాజమాన్యం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మావేశంలో సిఐ మాట్లాడుతూ పిల్లలు తమ తల్లిదండ్రులు హెట్మెట్ వాడే విదంగా చూడాలని హెల్మెట్ దరించకుంటే జరిగే ప్రమాదాలు వాటి వలన వాటిల్లే నష్టాలపై వివరించారు. హెల్మెట్ మాత్రమే కాకుండా వాహనానికి అవసరమయ్యే ధ్రువ పత్రాలు ఉంచుకోవాలని అనుకోకుండా ఎలాంటి ప్రమాదం జరిగినా ఇన్సూరెన్స్ తో పాటు నష్టాలను అతిక్రమించ వచ్చని అన్నారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న
## ట్రాక్టర్ల పట్టివేత

*మల్హర్‌రావు, నవంబర్ 21, ప్రభాతవార్త*



మండలకేంద్రమైన తాడిచర్లలోని మానేరు నుంచి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్‌ల ద్వారా అటవీ ప్రాంతం నుంచి చిట్యాల మండలం వెంచరామి గ్రామానికి గత కొద్దిరోజులుగా యధేచ్ఛగా తరలిస్తున్నారనే సమాచారం మేరకు కొయ్యూర్ ఫారెస్ట్ రేంజ్ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో రెండు ఇసుక ట్రాక్టర్‌లను స్వాధీనపర్చుకొని రేంజ్ కార్యాలయానికి తరలించినట్లుగా తాడిచర్ల సెక్షన్ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈదాడుల్లో బీట్ అధికారులు పాల్గొన్నారు.

## పీఆర్టీయు జిల్లా అధ్యక్షునిగా వెంకటేష్

**-అభినందించిన పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం**

*ఎల్కతుర్తి, నవంబర్ 21, ప్రభాతవార్త*



మండలంలోని కోతుల నడుమలో ప్రధానో పాధ్యాయులుగా విదులు నిర్వహిస్తున్న రావులకర్ వెంకటేశ్ ప్రొగెసివ్ రికగ్నైస్డ్ టీచర్స్ యూనియన్‌గా ఎన్ను కున్నందుకు ఆయనకు పలు అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రావులకార్ వెంకటేష్ ఇటీవల ఎన్నికైన సందర్భంగా ఎల్కతుర్తి జడ్పీహెచ్ఎస్ పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ముద్దసాని విజయలక్ష్మి ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ సాంబశివరెడ్డితో కలిసి వెంకటేష్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ వెకంటేష్ నిరంతర ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటు పడుతూ మరిన్ని ఉన్నత శిఖరాలుఅధిరోహించాలని వారు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. జ్, ఇప్ప ఆదినారాయణ ముదిరాజ్, మహిళలు, యువకులు, కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# దొంగలముఠా సభ్యుడి అరెస్ట్

**-ఎడ్లను దొంగిలించడంతో అరెస్టుచేసిన పోలీసులు**

*పాలకుర్తి, నవంబరు21 ప్రభాతవార్త :*

రాష్ట్ర వ్యాప్తంగా ఎడ్లను దొంగిలిస్తున్న దొంగల ముఠా సభ్యుడిని అరెస్టుచేసినట్లు వర్ధన్నపేట ఏసీపీ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సీఐ విశ్వేశ్వర్‌తో కలిసి శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి ఫయీమ్‌ను ప్రవేశపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ పాతబస్తి కేంద్రంగా చేసుకని రాష్ట్రంలోని నిజామాబాద్, రంగారెడ్డి, మెడ్చెల్, వరంగల్‌జిల్లాల్లో హర్యానాకు చెందిన దొంగల ముఠాతోపాటు హైదరాబాద్‌కు చెందిన మరికొంతమంది యువకులు ఎడ్లను వాహనాల్లో దొంగిలించి రాత్రికి రాత్రి హైదరాబాద్‌కు తరలిస్తున్నారని వెల్లడించారు. హర్యానాకు చెందిన ఐదుగురు ముఠా సభయలు మహ్మద్ సల్మాన్, సికిందర్, ఇస్లామ్, అషు, ముస్తాక్‌లని పేర్కొన్నారు. గత నెలలో 26న దేవరుప్పుల మండలంలో నాలుగు ఎడ్లు, 29న పాలకుర్తి మండలంలో ఏడు ఎడ్లను దొంగిలించి హైదరాబాద్‌కు బొలేరో వాహనంలో ఎడ్లను తాళ్లతోకట్టివేసి తీసుకెళ్లుతున్నారని తెలిపారు. దొంగిలించిన ఎడ్లను కోసి మాంసాన్ని విక్రయిస్తారని వెల్లడించారు. అంతేగాకుండా లింగాలఘణపురం మండలంలో బొలేరో వాహనంలో ఎడ్లను ఎత్తుకెళ్లుతుంటే బోల్తాపడింది. దొంగల కోసం హర్యానాకూ కూడా పోలీసు అధికారులను పంపించి గాలింపు చేపట్టినట్లు తెలిపారు. వారికోసం గాలింపు ముమ్మరం చేసినట్లు తెలిపారు. ముఠా సభ్యుడైన హైదరాబాద్ మీర్‌పేట దబాంగ్‌కాలనీకి చెందిన ఫయీమ్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసు విచారణ వేగవంతం చేసిన పాలకుర్తి, దేవరుప్పుల ఎస్ఐలు శ్రీకాంత్, రమేష్‌లను ఏసీపీ అభినందించారు.

## రైతులలకు గన్ని సంచుల డబ్బులు చెల్లించని
# వ్యాపారస్తుల లైసెన్స్ రద్దు చేయాలి

*పర్వతగిరి, నవంబర్ 21, ప్రభాతవార్త*




రైతులు తమ సరుకులను తీసుకొచ్చిన గన్ని సంచులకు రూ.30 చెల్లించాలనే ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 396ను వరంగల్ ఏనుమాముల మార్కెట్లో వెంటనే అమలు చేయాలని రెవల్యూషన్ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతాంగం ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ రెక్కల ముక్కలు చేసుకొని కష్టపడి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పండిన అరకొర పంటలకు అమ్ముకోవడానికి మార్కెట్‌కు తీసుకెళ్తే రైతులను వ్యాపారస్తులు దళారులు ఇష్టానుసార ంగా దోపిడి చేస్తున్న పట్టించుకునే నాదుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వ్యాపారస్తులు అమలు చేయాలని జారీ చేయడంతో ప్రభుత్వ ఆదేశాలను దిక్కరించి సోమవారం నుంచి మార్కెట్లో పత్తి మిర్చి కొనుగోలు చేయమని మార్కెట్ కార్యదర్శికి నోటిసులు ఇచ్చిన వ్యాపారస్తుల లైసెన్సులను వెంటనే రద్దు చేసి రైతుల సరుకులను ప్రభుత్వమే కొనుగోలు చేయవలసిన బాధ్యత ఉందని అన్నారు.రైతుల పక్షపాతి ప్రభుత్వం అని చేప్పుకునే టీఆర్ఎస్ మంత్రులు శాసనసభ్యులు వెంటనే జోక్యం చేసుకొని రైతుల సరుకులను ప్రభుత్వం చేత కొనుగోలు చేయవలసిన బాధ్యత ఉందని ఆయన గుర్తు చేశారు.ఈ సమావేశంలో గౌరారపు దూడయ్య, డి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాటికొండ గ్రామంలో పోలీసుల కార్డెన్ సెర్చ్

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు21 ప్రభాతవార్త :*

ఘన్‌పూర్ మండలంలోని తాటికొండ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏసీపీ డి.రఘుచందర్ పాల్గొని రోడ్డు ప్రమాద నివారణ చర్యలు, సైబర్‌నేరాల గురించి, గంజాయి, గుడుంబా వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. అలాగే వయోవృద్ధుల సంరక్షణ చట్టం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఘన్‌పూర్, రఘునాథపల్లి సీఐలు అల్లె రాఘవేందర్, సంతోష్, ఘన్‌పూర్, చిల్పూర్, లింగాలఘణపురం ఎస్ఐలు శ్రావణ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పరకాల వార్త

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**-ఎంపిపి అణిమిరెడ్డి,**

**చైర్మన్ స్వామిరాయుడు**

*రాయపర్తి, నవంబర్ 21, ప్రభాతవార్త*

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దనీ ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, వర్దన్నపేటమార్కెట్ చైర్మన్ కొమ్ము స్వామి రాయుడు అన్నారు. సోమవారం మండలంలోని మహబూబ్ నగర్, కొండాపురం, గ్రామాలలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే ద్యేయమని అన్నారు. సీఎం కేసిఆర్ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా ఉండేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను



ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పించారని అన్నారు. రైతులకు అండగా రైతుబంధు, రైతు బీమా 24 గంటల ఉచిత కరెంటు, సాగునీరు, త్రాగునీరు అనేక సంక్షేమ పథకాలను, ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, రాయపర్తి పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామ్‌చంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు నర్సింహాచార్యులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, పార్టీ జిల్లా నాయకులు వనజ రాణి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి. నయీమ్, సర్పంచ్‌లు గాదె హేమలత, రవీందర్‌రెడ్డి, కోదాటి దయాకర్, ఎంపిటిసి నెక్కొండ రజిత వీరస్వామి, మండల పార్టీ నాయకులు పతంగి నర్సయ్య, లేతాకుల యాదవరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి ఉస్మాన్, ఎనగందుల మురళి, తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, వల్లపు వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్కం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన మండల విద్యాశాఖాధికారి

*పర్వతగిరి, నవంబర్ 21, ప్రభాతవార్త*



తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్ద తండ, దూప తండా ప్రాథమిక పాఠశాలలను మరియు యుపీఎస్ అన్నారం పాఠశాలలను సోమవారం మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ సందర్శించారు. తరగతుల పరిశీలన చేశారు. పాఠ్య బోధన విధానం, పాఠ్య ప్రణాళిక పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి ఉపాధ్యాయుడు బోధనలో మెళకువలు పాటిస్తూ తొలిమెట్టు కార్యక్రమం విజయవంతం చేయాలని, తరగతి గదిలో వెనుక బడిన విద్యార్థులను కొలమానంగా తీసుకొని అందరు విద్యార్థులు కనీస అభ్యాసన సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి అని తెలుపనైనది. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, ప్రతి తరగతికి లైబ్రరీ పీరియడ్ ఉండేలా చూడాలని పీరియడ్ ప్రణాళిక, తయారీ, ఇ ందు కోసం ఉపాధ్యాయులు తగు ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని తెలియపరచనైనది. ఎఫ్ ఎల్ ఎన్, ఎస్ ఎ 1, ఎం డి ఎం. రికార్డులను పరిశీలించనైనది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యా యులు వేణు, కుమార్, సోమేశ్వర్, సి ఆర్ పీ ప్రవీణ్ పాల్గొన్నారు.

## మండలంలో ప్రపంచ మత్స్య దిన్సోవం వేడుకలు

*రాయపర్తి, నవంబర్ 21, ప్రభాతవార్త*



ప్రపంచ మత్స్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలో గంగ పుత్ర, ముదిరాజ్ గ్రామ మత్స్య పారిశ్రామిక, మత్స్య సహకార సంఘము ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంఘం జెండాలను గంగ పుత్ర సంఘం అద్యక్షుడు పిల్లి రవీందర్, ముదిరాజ్ సంఘం చెవ్వ యాకయ్యకు ఆవిష్కరించారు. పిల్లి మల్లయ్య, వడ్డబోయిన మహేందర్, పిల్లి కొమురయ్య, పూజారి సంతోష్‌కుమార్, పిల్లి మహేందర్, పూజారి రాజసాగర్, పూస ప్రభాకర్, ముదిరాజ్ మత్స్య కారుల సంఘం అద్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ

*పర్వతగిరి, నవంబర్ 21, ప్రభాతవార్త*

మండలంలోని చింతనెక్కొండ గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర ్పంచ్ సుష్మామహేష్ ఎంపిపి కమలాపంతులు, జెడ్పిటిసి కో ఆప్షన్ మహ్మద్ సర్వర్ రైతుబంధు కన్వీనర్ చినపాక శ్రీనివాసులు ప్రారంభించారు. ఉపసర్పంచ్ దర్మోజు దేవేందర్, రైతు కన్వీనర్ గొర్ల మల్లయ్య, సభ్యులు మోహన్‌రావు, గ్రామ శాఖ కార్యదర్శి జీడి ప్రసాద్, పార్టీ నాయకులు నరేష్, రమేష్, దేవేందర్, మల్లయ్య, మహిళా నాయకులు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- జడ్పిటిసి బానోతు సంగులాల్**

*పర్వతగిరి, నవంబర్ 21, ప్రభాతవార్త*



ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు పార్టీ కార్యకర్తలు పాటుపడాలని పర్వతగిరి జడ్పిటిసి బానోతు సాంగులాల్ కోరారు. వరంగల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదేశాల మేరకు బీర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాల వారిగా ముఖ్య నాయకులు కమిటీల నియామకం జడ్పిటిసి ఆధ్వర ్యంలో చేపట్టం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కమల పంతులు, వైస్ ఎంపిపి రాజేశ్వర్‌రావు, తెరాస మండల అధ్యక్షులు రంగుకుమార్‌గౌడ్, జడ్పి కోఆప్షన్ సర్వర్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్, పుట్టపురం ఏకాంతం, సోషల్‌మీడియా కన్వీనర్ బొట్ల మదు, మండల ముఖ్య నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ.

*టేకుమట్ల, ప్రభాతవార్త నవంబర్ 21, ప్రభాతవార్త*

టేకుమట్ల మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామనికి చెందిన బండారి చేరాలు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం టేకుమట్ల ఎంపిపి రెడ్డి మలారెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవి వారి కుటుంబాన్ని పరామర్శించి మృతి గల కారణాలు తెలుసుకొన్ని వారి కుటుంబాన్నికి ప్రగాఢ సానూభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మంద రవి సర్పంచులు సురేష్ స్వర్ణలత ఉద్దమారి మహేష్ వెంక్రటావుపల్లి ఎంపిటిసి పెరుమాండ్ల చంద్రకళ మొగిలి తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

*టేకుమట్ల నవంబర్ 21, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రామకృష్ణాపూర్ (టి) గ్రామశివారులో జంగా రాజయ్య (45) అనే రైతుల తన వ్యవసాయ సమయంలో విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మరణించినట్లు కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జంగ రాజయ్య అనే వ్యక్తి తనకున్న మూడెకరాల వ్యవసాయంలో పత్తి చేను సాగు చేయగా పత్తి చేనుకు నీళ్ల కట్టే క్రమంలో సింగిల్ ఫేస్ కరెంటు ప్రమాదవశాత్తు మీద పడడంతో రాజయ్య అక్కడికక్కడే మరణించాడు. మృతుడికి భార్యతిరుపతమ్మ, ఇద్దరు ఆడపిల్లలు ఒక కుమారుడు ఉన్నాడు. కాగా రాజయ్య మృతితో రామకృష్ణాపూర్ (టి) గ్రామంలో విషాదఛాయలనుకున్నాయి.

## ముదిరాజులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-జిల్లా అధ్యక్షుడు జోరుక సదయ్య**

*చిట్యాల, నవంబర్ 21, ప్రభాతవార్త*



అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న ముదిరాజ్ కులస్థులను ప్రభుత్వం ఆదుకోవాలని ముదిరాజ్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జోరుక సదయ్య కోరారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను చిట్యాల సొసైటీ అధ్యక్షుడు గుండా రవీందర్ సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షుడితో పాటు, రాష్ట్ర కార్యదర్శి చింతల రమేష్‌లు హాజరై మాట్లాడారు. ముదిరాజ్ కులస్థులు ఉపాధి అవకాశాలు లేక ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయని తెలిపారు. ముదిరాజునలు బిసి-డి నుండి బీసీ-ఏలో చేర్చాలని కోరారు. సొసైటీల ద్వారా ప్రత్యేక రుణాలను కేటాయించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహసభ నాయకులు పిట్టల రాజమౌళి, గోలకొండ సారయ్య, సతీష్, పిట్టల సమ్మయ్య, గుండా జనార్ధన్, గోల్కొండ రమేష్, స్వామి, నరహరి, గుండా సురేష్, సాదా స్వామి, చంద్రయ్య, బండి సాంభయ్య, పిట్టల నాగరాజు, రాజమల్లు, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో ముందుండాలి

*భూపాలపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త*

ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో ముందుండాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అద్యక్షుడు జోరిక సదయ్య అన్నారు. ముదిరాజ్ మహసభ ఆవిర్భావ దినోత్సవం, మత్స్యశాఖ దినోత్సవంను పురస్కరించుకొని సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జండా ఆవిష్కరణ చేసిన అనంతరం పట్టణంలోని బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జోరిక సదయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ముదిరాజ్‌ల కోసం ఉచితంగా చేప, రొయ్య పిల్లలు, టూ, ఫోర్ వీలర్స్‌ను అందజేయటం జరుగుతుందని అన్నారు. ఉమ్మడి జిల్లా సొసైటి అద్యక్షుడు బుస మల్లేషం, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం వినూత్నమైనది

**- ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

తెలంగాణ రాష్ట్రంలోనే వరంగల్ పశ్చిమ నియోజకవర్గం వినూత్నమైనదని ప్రభుత్వ చీఫ్‌విప్ శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. సోమవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం మడికొండలోని శ్రీసత్యసాయి కన్వేన్షన్ సెంటర్‌లో జరగగా పార్టీ కుటుంబ సభ్యుడిగా పాల్గొని వారందరికి ఉద్దేశించి ఆత్మీయ ప్రసంగం చేసి అనంతరం జరిగిన మీడియా సమావేశంలో కార్యక్రమాన్ని ఉద్దేశించి చీఫ్‌విప్ మాట్లాడుతూ ఆటో కార్మికుల నుంచి మొదలుకొని ఐఏఎస్ అధికారి వరకు ఉంటారని వారందరిని ఒక్క కుటుంబంగా తయారు చేసే ఇట్లాంటి కార్యక్రమాల ద్వారా వారి యోగ క్షేమాత్రలను పంచుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాల ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పథకాలు ప్రతి గడపను చేరుతాయని... కేసీఆర్ అంటే ఒక భరోసా, నమ్మకమని చీఫ్‌విప్ అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి విషానికి వస్తే ఉమ్మడి రాష్ట్రంలో శాసన సభ్యునిగా ఉన్నంత కాలం ఐదు కోట్ల అభివృద్ధి పనులు కూడా చేసుకోలేకపోయామని... కానీ తెలంగాణ రాష్ట్రం ఆవార్భవించాక వందల కోట్లతో అభివృద్ధి పనులు చేసుకుని మన నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దుకున్నామని ఈ అభివృద్ధిలో ప్రజలందరు భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. అనేక వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పాటుపడటం జరుగుతందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో కట్టిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లను రాభోయే 15 రోజుల్లో అందజేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. జీవనోపాధి కోల్పోయిన కులవృత్తులను చేయూతనిచ్చి.. ఆర్థికంగా నిలద్రొక్కుకునే విధంగా వారికి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అనేక కులాలకు ఆత్మగౌరవ భవనాలను మంజూరి చేయడం జరిగిందన్నారు. అత్యంత అట్టహాసంగా జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో చీఫ్ విప్ ఆప్యాయంగా మెలుగుతూ... పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలతో పార్టీ కుటుంబంతో కలిసి కలివిడిగా మెలిగారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారణి, కూడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, రైతు ఋణ విమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కులవృత్తుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

తెలంగాణ రాష్ట్రంలో కులవృత్తుల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని మచిలీబజార్ మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేప పిల్లలను భద్రకాళి తటాకంలో వదిలారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ చాలా సంవత్సరాల తదుపరి ఆదివారం వడ్డెపెల్లి, నేడు భద్రకాళి చెరువుల్లో అధికంగా మళ్లీ చేపల పెంపకాన్ని చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో నూతన నీటి వనరుల విస్తీర్ణం భారీగా పెరగడం, దేశంలో ఎక్కడ లేని విధంగా ఉచితంగా చేప, రొయ్య పిల్లల పంపిణీ వంటి అనేక కార్యక్రమాలతో రాష్ట్రంలో మతస్య సంపద కూడా భారీగా పెరిగిందని వివరించారు. సంపదను సృష్టించాలి... దానిని పేదలకు పంచాలనే ఆలోచనతో రాష్ట్రంలో పెరిగిన మత్స్య సంపదను ఈ వృత్తి ఆధారపడి జీవనం సాగిస్తున్న ప్రతి మత్స్యకారుడికి అందిస్తున్నామన్నారు. భద్రకాళి చెరువుల్లో నేడు ఆరు లక్షల రూపాయలతో దాదాపు 4లక్షల చేప పిల్లల వితరణ చేయడం వల్ల రాభోయే కాలంలో దాదాపు 2 కోట్ల రూపాయల ఆదాయం లభించనుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవరకొండ విజయలక్ష్మి- సురేందర్, తోట వెంకన్న, దాస్యం అభినవ్‌భాస్కర్, మత్స్యకార జిల్లా అధ్యక్షులు బుస్స మల్లేషం, జిల్లా ప్రధాన కార్యదర్శి, తెరాస నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మత్స్యకార సహకార సంఘం బాధ్యులు సారంగపాణి, బయ్య శోభన్ తదితరులు పాల్గొన్నారు.



# ఒయాసిస్ ఫెరిలిటీలో ఐదవ వార్షికోత్సవం

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

పట్టణంలోని 200 మంది గైనకాలజిస్టులతో కలిసి ఒయసిస్ ఫెర్టిలిటీ ఐదవ వార్షికోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మారుతున్న జీవన శైలి, తల్లిదండ్రులు కావాలనే కోరికను ఆలస్యం చేసుకోవడం, ఒత్తిడి, ఇతర పర్యావరణ కారకాలతో భారతదేశంలో సంతానలేమి సమస్య భాగా పెరిగింది. ఫెర్టిలిటీ కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి కానీ సంతానం లేని జంటలకు నైతిక, పారదర్శక, సాక్ష్యం- ఆధారిత చికిత్సను అందించే కేంద్రాలు చాలా తక్కువ. అత్యాధునిక ఐవీఎఫ్ ల్యాబ్‌లు, అధిక అర్హత కలిగిన ఫెర్టిలిటీ నిపుణులు, ఎంబ్రియాలజిస్టుల మద్దతుతో హైటెక్ పరికరాలు ఇప్పుడు ఎంతో అవసరం ఒయాసిస్ ఫెర్టిలిటీ, వరంగల్ ఐదవ వార్షికోత్సవాన్ని జరుపుకుందని ఒయాసిస్ ఫెర్టిలిటీ, వరంగల్ క్లినికల్ హెడ్‌అండ్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ జలగం కావ్యరావు, ఒయాసిస్ ఫెర్టిలిటీ ఆఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుధాకర్ జాదవ్ ఈ వేడుకలను పురస్కరించుకొని ఐదు సంవత్సరాలలో సెంటర్లో ఐవీఎఫ్ ద్వారా పుట్టిన పిల్లలతో వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అనేక మంది దంపతులు తమ పిల్లలతో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు.




# డాక్టర్ ఎం.కృష్ణసుమంత్‌కు ఇంటర్నేషనల్ వర్క్‌షాప్‌లో ప్రసంగించడానికి ఆహ్వానం

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు21 ప్రభాతవార్త :

కేయూ టూరిజం పార్ట్‌టైం అధ్యాపకుడు డాక్టర్ ఎం.కృష్ణ సుమంత్ జనవరం 2 నుంచి 6 వరకు 2023లోజరగబోయే ఆసియాటిక్ సొసైటీ ఫర్ సోషల్ సైన్స్ రీసెర్చ్, న్యూఢిల్లీ, ఉత్కల్ యూనివర్సిటీ, ఒడిషా సంయుక్తంగా నిర్వహించే టెంపుల్ ఆర్కిటెక్చర్ అండ్ ఐకనోగ్రఫీ ఇంటర్నేషనల్ వర్క్‌షాపునందు విశిష్ట వక్తగా ప్రసంగించడానికి ఆహ్వానిస్తి పంపారు. డాక్టర్ సుమంత్ తెలంగాణలోని దేవుని గుట్ట కంబోడియాలో ఆంగ్కోర్ వాట్ దేవాలయాల సారూప్యత దేవుణ్ణి గుట్ట అంతర్జాతీయ పర్యాటక ప్రదేశంగా మారడానికి భారత పర్యాటక శాఖ తీసుకోవాల్సిన ప్రణాళికలను ఈ విశిష్ట సదస్సులో ఉపన్యసిస్తారు. ఈ కార్యశాలలో అంతర్జాతీయ స్థాయిలో ఆర్కియాలజీ ఆర్కిటెక్చర్, టూరిజం, జియోగ్రఫీలకు చెందిన వందమంది నిపుణులను ఎంపికచేసి వారికి టెంపుల్ ఆర్కిటెక్చర్, వాటి సంరక్షణ ప్రణాళికలను ఈ కార్యక్రమం ద్వారా తర్ఫీదు ఇవ్వబో తున్నారు. డాక్టర్ కృష్ణ సుమంత్‌ను వైస్‌ఛాన్సలర్ ఆచార్య టి.రమేష్, హిస్టరీ అండ్ టూరిజం విభాగాధిపతి ఆచార్య విజయబాబు, బోర్డ్ ఆఫ్ ఛైర్ పర్సన్ ఆచార్య తాళ్లపల్లి మనోహర్, స్థపతి శివనాగిరెడ్డి పరిశోధక విద్యార్థులు అభినందించారు.






# ప్రపంచ ప్రముఖులంతా పుస్తక ప్రియులే

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు21 ప్రభాతవార్త :

ప్రపంచంలో ప్రముఖ వ్యక్తులంతా పుస్తకపఠనం ద్వారా సమాజ గతిని మార్చి తనదైన ముద్రవేశారని కేయూ డాక్టర్ సంగాని మల్లేశ్వర్ అన్నారు. సోమవారం కేయూ జర్నలిజం విభాగంకు సొసైటీ ఫర్ పబ్లిక్ వెల్ఫేర్ ఇనిషియేటివ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు, సామాజిక వేత్త డాక్టర్ దేవత్‌సురేష్ వివిధ రంగాలకు అంశాలకు సంబంధించిన 83పుస్తకాలను డొనెట్ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ మల్లేశ్వర్ మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం ఒక మంచిపుస్తకం వందమంది మంచి స్నేహితులతో సమానం అని ఒక మంచి స్నేహితుడు ఒక మంచి గ్రంథాలయంతో సమానమని గుర్తుచేశారు. 2014నుంచి పుస్తకాల సేకరణ ప్రారంభించినట్లు, గతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల హన్మకొండలో పుస్తకాలు బహూకరించానని, ప్రస్తుతం 83పుస్తకాలు, వివిధ అంశాలకు చెందిన పుస్తకాలను జర్నలిజం విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జర్నలిజం విభాగ అధ్యాపకులు కంజర్ల నర్సింహారాములు, డి.రామాచారి, డాక్టర్ వంగాల సుధాకర్, మోటె చిరంజీవి, ఈర్లసురేందర్, అనిల్, జర్నలిజం విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు కేంద్రీయ విద్యాలయంలో సీట్లు

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు21 ప్రభాతవార్త :

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బీఏ విభాగం రాజనీతి శాస్త్రం విద్యార్థిని మరియా అఫ్జల్(ఎంఏ రాజనీతిశాస్త్రం) ఉస్మానియా విశ్వవిద్యాలయంలో, ఎం.సాయికుమార్ (ఎంఏ తెలుగు) అనంతపురంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో సీటు పొందినట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. సోమవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఈమేరకు విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, సహాయక రిజిస్ట్రార్ కిష్టయ్య, అధ్యాపకులు డాక్టర్ వీరస్వామి, డాక్టర్ సంజీవ, డాక్టర్ చిర్రరాజు, డాక్టర్ సదాశివ్,డాక్టర్ లింగయ్య, డాక్టర్ సహీదా పర్వీన్ పాల్గొన్నారు.



# రసాయన శాస్త్ర సవిభాగాధిపతిగా డాక్టర్ సవితాజ్యోత్స్నా

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు21 ప్రభాతవార్త :

కేయూ రసాయన శాస్త్ర విభాగ నూతన విభాగా అధిపతిగా డాక్టర్ టి.సవిత జ్యోత్స్నాను రెండుసంవత్సరాల కాలానికి నియమిసూనత రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ సవితాజ్యోత్స్న ప్రస్తుత విభాగ అధిపతి ఆచార్య జి.బ్రహ్మేశ్వరి నుంచి బాధ్యతలను సోమవారం స్వీకరించారు. డాక్టర్ సవితాజ్యోత్స్న కెమిస్ట్రీ విభాగ పాఠ్యప్రణాళిక అధ్యక్షురాలుగా, వ్యాయామ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా కూడా గతంలో పనిచేశారు. ప్రస్తుతం స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీగా ఉన్నారు. పలువురు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు అభినందించారు.






## ఎట్టకేలకు పూర్తి అయిన సూర్యపేటతండా రోడ్డు

చెన్నారావుపేట, నవంబర్ 21, ప్రభాతవార్త

ఏళ్ల తరబడిగా నిలిచిపోయిన మండలంలోని సూర్యపేటతండా రోడ్డు నిర్మాణం ఎట్టకేలకు పూర్తయింది. జల్లి బస్టాండు నుండి సూర్యపేటతండా



గ్రామం వరకు రెండున్నర కిలో మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం ఒక కోటి 71లక్షలు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ద్వారా మంజూరి చేసింది. అట్టి నిర్మాణ పనులను 2018 చివరిలో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా పనులు ప్రారంభించారు. తొలుత పనులు వేగవంగా జరిగినా ఆదిలోనే హంస పాదులుగా నిలిచిపోయాయి. ఈ మార్గం గుండానే నిత్యం సూర్యపేటతండా, గొల్లబామతండా, అడ్డబాటుతండా, కోరంకుంట, నెక్కొండ మండలం దీక్షకుంట్ల తదితర గ్రామాలకు ప్రజలు వెళ్లస్తుంటారు. పనులు మొదలుపెట్టి ఇప్పటి వరకు నిర్మాణం పూర్తికాలేక పోయింది. కంకర తేలిన రోడ్డుతో స్థానిక గిరిజనులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

**ఎట్టకేలకు పనులు పూర్తి....**

కాగా దీనిపై పలుమార్లు పత్రికల్లో కథనాలు రావడం, స్థానిక గిరిజనులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే రోడ్డు నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. దీంతో రెండు రోజులుగా ఇట్టి బీటీ రోడ్డు నిర్మాణ పనులు చకచక పూర్తయ్యాయి. ఎన్నో ఏళ్లుగా మట్టి రోడ్డుతో ఇబ్బంది పడ్డ తమకు బీటీ రోడ్డు పడటం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. గిరిజనుల చిరకాలవాంచన నెరవేరినట్లు అయిందని పేర్కొన్నారు.

## విద్యాప్రమాణాలు పెంచేందుకు కృషి చేయాలి

చెన్నారావుపేట, నవంబర్ 21, ప్రభాతవార్త

విద్యార్థుల్లో కనీస విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎల్ఎఫ్ఎన్ నోడల్ అధికారి ఫ్లోరెన్స్ అన్నారు. మండలంలోని తోపనగడ్డతండా, కందిగడ్డతండ, శంకరంతండా గ్రామాల్లని ప్రభుత్వ పాఠశాలలను సోమవారం సందర్శించారు. ఆయా పాఠశాలల్లో రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే విద్యార్థుల యొక్క విద్యాబోధన వారి యొక్క సామార్ధ్యం ఏవిధంగా ఉందో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల యొక్క టీచింగ్ లెర్నింగ్ నైపుణ్యాలను తెలుసుకోవాలన్నారు. తద్వారా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని విద్యావంతులను చేసేందుకు కృషి చేయాలన్నారు. అలాగే విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచుకుంటూ పాఠశాలను సమర్థ్యవంతంగా నిర్వహించాలన్నారు. కాగా తోపనగడ్డతండా పాఠశాలలో విద్యార్థులకు, డిక్షనరీ, కంపాక్స్ బాక్స్, ఇతర పుస్తకాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దేవకుమారి, సునిత, సిఆర్‌పిలు శిల్ప, స్వామి పాల్గొన్నారు.



## మండల పూజలో అన్నదాతల సేవలు

నర్సంపేట,నవంబర్ 21, ప్రభాతవార్త

మండల పూజలో అన్నదాతల సేవలు స్థానిక నర్సంపేట పట్టణం నందు శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం ప్రాంగణ ంలో దేవాలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా కార్యనిర్వహణలో 06వ రోజు కొనసాగుతున్న మండల పూజ మహోత్సవం అన్నదాతలు దొడ్డ రమాదేవి రమేష్ వనమాల,చంద్రప్రశాష్,కవిత కే.శే.తంగల్లపల్లి సంపత్‌కుమార్ తిరుమల దేవిల కమార్తె వైష్ణవి హనుమకొండ వాస్తవ్యులు,రేమిడి రామకృష్ణ స్రవంతి రితిష్మలు అయ్యప్ప స్వామి దేవాలయ మూలవిరాట్టు సన్నిధిలో నామగోత్రాలు వస్త్రాలు సేకరించి స్వామివారికి పదిరెట్టు అంబడి చేతులు వెలిగిస్తూ టెంకాయలు పసుపు కుంకుమ పుష్పాలు సమర్పిస్తూ శిరస్సు పై నైవేద్యం శరణు ఘోష కీర్తనలతో భక్తి పరవశం చెంది మాలధార స్వాములకు వడ్డన చేస్తూ అందరూ తృప్తిగా భోజనం చేసి మమ్మల్ని మా కుటుంబాన్ని సమస్త సర్వే జన సుఖీనోభవంతుగా అయ్యప్పచే దీవెనలు ఇప్పించమని కోరుతూ దాతలు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.ఇట్టి కార్యక్రమంలో మాదారపు చంద్రశేకర్ గుప్తా, శ్రీరామ్ ఈశ్వరయ్య, బాల్నే సర్వేషం, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు, పూల శ్రీధర్, రారాకుల శ్రీనివాస్, బీరం రవీందర్ రెడ్డి, భరత్, గురుస్వాములు యాదగిరి, సంజీవ, వెంకట్రాజ్యం, అర్చకులు దేవి నరాకర సాహూ ఆలయ గుమస్తా దేశిరాము, సాయి, సుమన్, గోపి, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**దీక్షను చేపట్టిన గోగుల...**

ధర్మశాస్త్ర అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయక అయ్యప్పస్వామికి బిజెపి నాయకులు డా.గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించన అనంతరం అయ్యప్పస్వామి దీక్షను చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆధ్యాత్మిక చింతనను పెంచుకోవడం ద్వారా సన్మార్గంలో ప్రయణిస్తారన్నారు.



## ముదిరాజ్‌లు ఆర్థికంగా ఎదగాలి

దుగ్గొండి, నవంబర్ 21, ప్రభాతవార్త

ముదిరాజ్‌లు ఆర్థికంగా ఎదగాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గుండాల మధన్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ప్రపంచ మత్స్యకారుల ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లు హక్కుల సాధన కోసం నిరంతరం శ్రమించాలన్నారు. ముదిరాజ్ కులస్తులను బీసీ ఏలో చేర్పించాలన్నారు. మత్స్యకారులు ఐక్యంగా హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు. అర్హులైన వారికి పెన్షన్లు డబుల్‌బెడ్‌రూమ్‌లు మంజూరి చేసి ఆదుకోవాలన్నారు. చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాధవశాత్తు మృతిచెందిన వారికి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షులు పల్లె రమేష్, జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిళి, ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గోనెల పద్మ, నర్సంపేట డివిజన్ గౌరవ అధ్యక్షులు జినుకల కొమ్మాలు, మండల ఉపాధ్యక్షులు ముత్యాల స్వామి, శానబోయిన రాజ్‌కుమార్, దాసరి రాజన్న, జక్కుల రాజమౌళి, బొజ్జ సంపత్, సదానందం, గంగాధర్, బిక్షపతి, దాసరి సారంగం, కీసరి ఎల్లయ్య, పల్లె రామన్న తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని వెంకటాపురం గ్రామంలో మత్స్యకారుల దినోత్సవం తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్, సర్పంచ్ రాజేశ్వర్‌రావు, ఎంపిటిసి కొల్లూరి విజయమోహన్‌రావు, మంద రాజు, తాళ్ల రాజేష్, కీసరి గంగాధర్, ముత్యాల సాంబమూర్తి, రవి, పెసరు సంజీవ, నరహరి, మంద సాంబయ్య, కీసరి కుమారస్వామి, పెసరు సతీష్, తాళ్ల సారయ్య తదితరులు పాల్గొన్నారు.



## రైతుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

దుగ్గొండి, నవంబర్ 21, ప్రభాతవార్త

రైతులు హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఇటుకాల కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర రెండో మహాసభలను జయప్రదం చేయాలని పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27, 29 వరకు నల్లగొండ జిల్లాలో జరిగే రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ఈ సభకు రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, ఏఐకేఎస్ అధ్యక్షులు డా.అశోక్‌దావలే, ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి హన్నన్‌మొల్లా, సహాయ కార్యదర్శి డా.విజ్ఞాకృష్ణన్, ఏఐకేఎస్ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, టి.సాగర్, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, బొంతల చంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, మండల కార్యదర్శి వేములపల్లి ఓదేలు, కమిటీ సభ్యులు కొంగర నర్సింహస్వామి, కోడెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో కొనసాగిన పోడు భూముల సర్వే

చెన్నారావుపేట, నవంబర్ 21, ప్రభాతవార్త

మండలంలోని ఉన్నటువంటి పోడు భూముల సర్వేను అధికారులు సోమవారం చేపట్టారు. పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతులందరికి భూమి హక్కు పత్రాలు అందిస్తామని ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారి చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే సంబందిత అధికారులతో సోమవారం మండలంలోని బోడమాణిక్యతండా గ్రామశివారు నెంబర్ 3 కాలనీని సందర్శించారు. ఈ కాలనీకి చెందిన సుమారు 40మంది రైతులు సమీపంలోని నాగారం, సూరిపల్లి పోడు భూములను సాగు చూసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇందులో భాగంగానే స్థానిక అధికారులు భూముల వద్దకు చేరుకోగా ఆ రైతులు తరలివెళ్లి అందుకు సంబందించిన వివరాలను అందించి సర్వేకు సహకరించారు. కాగా పోడు భూములను సాగు చేసుకుంటున్న ప్రతి రైతుకు ప్రభుత్వం న్యాయం జిగేలా చూడాలని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌సి కమిటి చైర్మన్ కన్నం అర్జున్, వైస్ చైర్మన్ కందికట్ల ప్రశాంత్, సభ్యులు కొంగర రవితేజా, అనిల్, సంజీవ, దయాకర్, నవీన్, ఎలీశా, విజయ్, రవీందర్ తదితరులు ఉన్నారు.



## రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నెక్కొండ, నవంబర్ 21, ప్రభాతవార్త

రామలింగేశ్వరస్వామి ఆలయంలో స్థానిక నెక్కొండ మండలంలో కార్తీకమాసం చివరి నాగులో సోమవారం సందర్భాన్ని పురస్కరించుకొని చందా రమణాకర్, జూనియర్ లెక్చరర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో సాయంకాలం వేల దీపాలంకరణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# బీసీ కులస్థులు ఐక్యంగా ఉద్యమించాలి

**బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి**

**24న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్**

**బీసీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్యామ్ యాదవ్**

*ములుగు, నవంబర్ 21, ప్రభాతవార్త :*

బీసీ కులస్తులకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని జాతీయ బీసీ సంఘం రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యాం యాదవ్ అధ్యక్షతన సోమవారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జానాభాలో అధిక శాతం ఉన్న బీసీలను అగ్ర కులాలు అణగదొక్కుతున్నాయని ఆవేదన చెందారు. జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో ఈనెల 24 పార్లమెంట్ ముట్టడి చేపట్టనున్నారని, బీసీలకు జానాభా దామాశా ప్రకారం చట్ట సభల్లో రిజర్వేషన్ల కోసం ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. కేంద్రంలో బీసీల మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, జానాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ప్రైవేటు రంగంలో సైతం రిజర్వేషన్‌లు ప్రకటించాలని ఆయన తెలిపారు. బీసీలు ఐక్యంగా ఉండి తమ హక్కులకై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీలకు బీసీ బంధు ప్రకటించాలని, బీసీల సంక్షేమం కోసం కార్పోరేషన్ ద్వారా వంద శాతం సబ్సిడీతో కూడిన రుణాలు అందజేసి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ ములుగు జిల్లా కన్వీనర్‌గా పెట్టెం రాజును, కో కన్వీనర్లుగా తిప్పని క్రిష్ణగౌడ్, కొనుపుల సంపత్ కుమార్ లను నియమించడం జరిగింది. తమ నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్యకు, వర్కింగ్ ప్రసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్‌కు జాతీయ ఉపాధ్యక్షులు మేరుగు బాబు యాదవ్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శి బుట్టి శ్యాం యాదవ్‌కు, మేరుగు శివానంద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ముత్యాల రాజు, జంపాల రవీందర్, దొంగరి మహేందర్, దొమ్మటి రాజు, వేల్పుల సంపత్, పోలు రవి, మునుకుంట్ల మహేశ్, లింగాల పూర్ణ చందర్, ఉష్కమల్ల మహేందర్, బుర్ర వెంకటేశ్ పాల్గొన్నారు.



# పాలంపేటలో ధాన్యం కొనుగోలు

## కేంద్రం ప్రారంభం

**మద్దతు ధర ఇచ్చేందుకే కొనుగోలు కేంద్రాలు**

**కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి**

**వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య**

*వెంకటాపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభానికి స్థానిక సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు మద్ధతు ధర కల్పించేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలలో తాము పండించిన వరిధాన్యం విక్రయించుకోవాలని అన్నారు. ఏ గ్రేడు వరి ధాన్యానికి రూ. 2060 లు, సి గ్రేడు ధాన్యానికి రూ. 2040 లు ప్రభుత్వం మద్ధతు ధర చెల్లిస్తుందని ఆమె అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల కోసం రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నారని ఆమె వివరించారు. కేంద్ర ప్రభుత్వానికి సరైన మద్ధతు ప్రకటించని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ప్రజల పట్ల చిత్తశుద్ధి లేకుండా మాట్లాడుతుందని తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో వెంకటాపూర్ పీఏసీఎస్ చైర్మన్ కాసర్ల కుమారస్వామి, ఆయా గ్రామాల సర్పంచులు మేడబోయిన అశోక్, సొసైటీ డైరెక్టర్లు, సీఈఓ యాసం శంకరయ్య, ఎంపిటీసీలు, వార్డు సభ్యులు, రైతులు, పీఏసీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బండ్లపాడు రైతులకు పట్టాలు ఇవ్వాలని ధర్నా

*ములుగు, నవంబర్ 21, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని బండ్లపాడు పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని ములుగు జిల్లా కలెక్టరేట్ ముందు సోమవారం రైతులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం దిగిని సమ్మయ్య అధ్యక్షతన జరుగగా ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజాల బిక్షపతి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండ్లపాడు పోడు రైతులు కొన్నేళ్లుగా సాగుచేసుకుంటున్నారని గతంలో పోడు భూములకు అక్రమ అరెస్టులు, జైలు జీవితం గడిపారని ఆయన తెలిపారు. ఈ భూముల కోసం గతంలో ఎన్నోసార్లు కలెక్టర్‌కు , తహసీల్దార్‌కు, ఫారెస్టు అధికారులకు వినతి పత్రాలు అందించినా ఫలితం లేదని ఆవేదన చెందారు. అర్హులైన నిరుపేదలకు పట్టాలివ్వాలని ఆయన తెలిపారు. ఈ ధర్నాలో నాయకులు బుర్ర సాంబయ్య, దొమ్మటి సదయ్య, రత్నం దామోదర్, సామర్ల బాలరాజ్, రెడ్డి సంపత్, దిగిని సమ్మక్క, పల్లెబోయిన లలిత, గాదె కొమురక్క, ఊరపెద్ది వరలక్ష్మీ, పాలకుర్తి సమ్మయ్య, చంద సదానందం, గాదె కుమార్, వేల్పుల ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్సార్‌టిపి ప్రచార రథాన్ని ప్రారంభించిన

**ములుగు జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీనివాస్ రెడ్డి**

*ములుగు, నవంబర్ 21, ప్రభాతవార్త :*

ఈ నెల 25 నుండి ములుగు జిల్లాలో వైఎస్సార్‌టిపి అధినేత షర్మిలమ్మ చేపట్టనున్న ప్రజా ప్రస్థాన యాత్ర ప్రచార రథాన్ని ములుగు జిల్లా అధ్యక్షులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి పాలనను మళ్లీ తీసుకురావడం కోసం షర్మిలమ్మ పోరాటం చేస్తుందని అన్నారు. పాదయాత్రలో దళితులు, మైనార్టీలు, మహిళలు, విద్యార్థులు, యువకులు, ఆదివాసీ గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన నాయకులు అన్న తిరుపతి, నాయకులు ఎండీ.ఖాదర్, ఏషిక బిక్షపతి, మెట్టు సురేష్, కొండబోయిన దిలీప్, బల్ల ప్రతాప్, అకాశ్ తదితరులు పాల్గొన్నారు.






# సాంబయ్య మరణం తీరనిలోటు

**రూ.14 వేలు అందించిన మిత్ర బృందం**

*ములుగు, నవంబర్ 21, ప్రభాతవార్త :*

ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామానికి చెందిన సోమల్ల సాంబయ్య అకాల మరణం చెందడం తీరని లోటని ఆర్టీ జూనియర్ కళాశాల ములుగు మిత్ర బృందం అన్నారు. సాంబయ్య దశదిన కర్మకుఉ మిత్రులు హాజరై నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి తోటి స్నేహితులు రూ. 14 వేలు అందజేసి వారి దాతృత్వం చాటుకున్నారు. ఆర్టీ కాలేజి మిత్ర బృందం నల్లబెల్లి సాంబయ్య పటేల్, ఎండీ. సిరాజ్, సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, రేగులపాటి అశోక్, లింగస్వామి, వసంతరావు, కరణ్ సింగ్, ఈర్షద్ అహ్మద్, రామ్ గౌడ్, సానికొమ్ము శ్రీకాంత్ రెడ్డి, ఎండీ. అల్లిపాషాలు ఆర్థిక సహాయం అందించారు. మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.



# ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఐటీడీఏ ముట్టడికి యత్నం

**పోలీస్ పహారలో ఐటీడీఏ**

**పీవోకు వినతిపత్రం అందజేసిన ఆదివాసీ నాయకులు**

*ఏటూర్‌నాగారం, నవంబర్ 21, ప్రభాతవార్త:*

ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం ఐటీడీఏ ముట్టడికి యత్నం చేయగా పోలీసులు భారీగా మోహరించి ఆదివాసీ నాయకులను అరెస్టు చేసి ఐటీడీఏ వద్ద సీఐ రాజు, ఎస్ఐ రమేష్ ల ఆధ్వర్యంలో భారీ బందో బస్తు ఏర్పాటు చేశారు. సోమవారం ఐటీడీఏ దిగ్బంధానికి సిద్ధమవుతున్నారన్న సమాచారంతో పోలీసులు ముందస్తు చర్యగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో గిరిజనేతరుల నియామకాన్ని నిరసిస్తూ గత 25 రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు పూనెం శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదివాసీ హక్కులను అధికారులు నర్వీర్యం చేస్తున్నారని మండి పడ్డారు. ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో గిరిజనేతరులకు కల్పించిన ఉద్యోగాలను తక్షణమే రద్దు పరిచి అర్హులైన ఆదివాసీ నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు వినతులతో కూడిన వినతిపత్రాన్ని పీవో అంకిత్‌కు అందజేశారు. పోడు భూములకు 2006 చట్ట ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని జీవో ఎంఎస్ 3 ని పటిష్టంగా అమలు చేయాలని, 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఐటీడీఏలో దీర్ఘకాలిక ఉద్యోగులను బధిలీ చేయాలని, ఆశ్రమ పాఠశాలలోని డైలీ వైజ్ వర్కర్లను క్రమ బద్ధీకరించాలని కోరారు. ఆశ్రమ వసతి గృహాలలో ఏఏ న్ఎంలను తక్షణమే నియమించాలని, అర్హులైన వారందరికీ ఉద్యోగాల కోసం ఏజెన్సీ సర్టిఫికెట్లను అందజేయాలని కోరుతూ పలు వినతులతో కూడిన వినతిపత్రాన్ని పీవోకు అందజేశారు. ఈ సందర్భంగా పీవో అ ంకిత్ మాట్లాడుతూ నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు, రాష్ట్ర కార్యదర్శి పాండు హేమసుందర్, ములుగు జిల్లా కన్వీనర్ పర్సిక సతీష్, దాసరి రాజేశ్వరరావు , తాటి సుధాకర్, పూనెం జనార్ధన్, నూపా నాగేశ్వరరావు, బోదె బోయిన సురేష్, ఆదివాసీ మహిళా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షురాలు బోదె బోయిన స్వాతి, చేళ్ల సమంతకమణి, కొప్పుల సరిత, పాయం భారతి, సోలం అరుణకుమారి, రామలక్ష్మీ, రమాదేవి, ప్రమీల, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# శివయ్యకు 108 నైవేద్యాలతో పూజలు



**గూడూరు, నవంబర్ 21, ప్రభాతవార్త**
పవి త్ర కార్తీకమాసోత్స వాలలో భాగంగా చివరి సోమవారం ధృష్ట్యా స్థానిక సనాతన శివాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శివాలయానికి సోమవారం పెద్ద సంఖ్యలో చేరుకున్న స్థానిక భక్తులు శివనామస్మరణతో ఆది దేవతలను దర్శించుకున్నారు. కార్తీక మాసారంభం నుండి ఈ ఆలయంలో ప్రతి నిత్యం ప్రత్యేక పూజా కార్యక్రమాలు, రుద్రాభిషేకాలు, పంచ హారతి సమర్పణ, ఆకాశ దీపావిష్కరణ చేస్తున్నారు. మధ్యలో కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపోత్స వం, కల్యాణం, జ్వాలాతోరణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆ తెల్లవారి గంగాహారతి కార్యక్రమం కూడా నిర్వహించారు. మరో రెండు రోజుల్లో కార్తీక మాసం ముగుస్తున్న క్రమంలో చివరి సోమవారం నాడు భక్తులు తెచ్చిన 108 రకాల ప్రసాదాలతో స్వామి వారికి నైవేద్యం సమరి ్పంచారు. భక్తి ప్రపత్తుల మధ్య ఆకాశదీపాన్ని ఆవిష్కరించారు. పంచ నాదాలతో పంచహారతి వేడుక నిర్వహించారు. పాల్గొన్న భక్తులు శివనామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని మారుమ్రోగించారు.

# కోటగుళ్లకు కార్తీక సోమవారం శోభ

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపిడిఓ అరుంధతి, ఎస్ఐ సతీమణి రవళిక

### ఆలయానికి పోటెత్తిన భక్తులు

### పట్టు వస్త్రాలతో స్వామి వారికి ప్రత్యేక అలంకరణ

**గణపురం, నవంబర్ 21, ప్రభాతవార్త**
మండలకేంద్రంలో కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో కార్తీకమాసం చివరి సోమవారం భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను అర్చకులు నరేష్ ప్రారంభించగా గణపురం ఎంపిడిఓ డాక్టర్ లెక్కల అరుంధతి, ఎస్ఐ మ్యాక అభినవ్ సతీమణి రవళికలు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పటుటన వస్త్రాలను సమర్పించారు. అనంతరం గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పెదద సంఖ్యలో మహిళలు తరలి వచ్చి ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించి దీప దానాలు చేశారు. చివరి సోమవారం స్వామివారిని పట్టు వస్త్రాలు, కమల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణంలోని గోమాతలకు పండ్లను అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అర్చకులు నరేష్ తీర్థ ప్రసాదాలను అందజేశారు.





# ఆర్జీలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ప్రజావాణిలో వివిధ సమస్యలపై స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ఆదేశించారు. స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంలో అవసరమైన చరనయలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం సమావేశం హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో 63వినతులు అదనపు కలెక్టర్ ప్రపుల్‌దేశాయ్‌తో కలిసి కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సత్వరమే స్పందించాలని, అప్పుడే ప్రజాసమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యతను ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడినడ, కలెక్టరేట్ ఏవో మన్సూరి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల జిల్లాస్థాయి క్రీడలను విజయవంతం చేయాలి



**జనగామ కల్చరల్, నవంబరు21 ప్రభాతవార్త :**
డిసెంబరు 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్స వాన్ని పురస్కరించుకుని ఈనెల 23, 24తేదీలలో జనగామ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియం (ధర్మకంచ)లో జరిగే జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడోత్స వాలు విజయవంతం చేయాలని నవతెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల ఫోరం జనగామ జిల్లా అధ్యక్షులు పంతులు ప్రభాకర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈపోటీలు జిల్లా సంక్షేమ అధికారి, మహిళ శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడునని తెలిపారు. దివ్యాంగుల జిల్లాస్థాయి క్రీడోత్స వాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనైనదని, ఈ క్రీడోతవాలలో అంధ, బదిర, శారీరక, మానసిక దివ్యాంగులకు ట్రై సైకిల్‌రేస్, రన్నింగ్, షాట్‌పుట్, చెస్, జావలిన్‌త్రో పోటీలలో జూనియర్స్ 10సంవత్స రాల నుంచి 16సంవత్స రాల వకు సీనియర్స్ 17సంవత్స రాల నుంచి 54సంవత్స రాల కేటగిరిలలో క్రీడోత్స వాలు నిర్వహించబడునని తెలిపారు. క్రీడోత్స వాలలో పాల్గొనే వారు జనగామ జిల్లాకు చెందిన దివ్యాంగులు వారి ఏజ్‌ప్రూఫ్, ఆధార్‌కార్డు, సదరం వైకల్య ధ్రువీకరణ పత్రాలతో ఈనెల 23, 24తేదీలలో జనగామ జిల్లా అంబేద్కర్ స్టేడియంలోని మైదానంలో ఉదయం 9గంటలకు హాజరై తమపేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన వినతులను పరిష్కరించాలి

**భూపాలపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త**
జిల్లాలోని ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన వినతులను పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 20 ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సంబందిత అధికారులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.



# శివాజి విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి



**ములుగు, నవంబర్ 21, ప్రభాతవార్త :**
పేద ప్రజల సంక్షేమానికి నిత్యం పరితపించి, సమాజ హితం కోసం కృషి చేసిన స్వర్గీయ వీరపనేని శివాజి విగ్రహాన్ని మంత్రి దయాకర్ రావు సోమవారం గోవిందరావుపేటలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ 75వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. 1982 వ సంవత్స రంలో అప్పటి టిడిపి అధ్యక్షులు ఎన్టీ రామారావు జిల్లా నాయకత్వ బాధ్యతలు శివాజికి అప్పగించారని, ఆయన నాయకత్వంలో మేమంతా పనిచేశామని దయాకర్ రావు తెలిపారు. తన రాజకీయ జీవితంలో ఇద్దరు ముఖ్యమంత్రులను ఇష్టపడతానని ఒకటి కేసిఆర్ కాగా రెండవది స్వర్గీయ ఎన్టీ రామారావని ఆయన అన్నారు. ఎన్టీ రామారావు గోవిందరావుపేటను మండలం చేస్తే కేసిఆర్ ములుగును జిల్లా చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ ఎంపీ కవిత, రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి, మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు పోరిక గోవింద్ నాయక్, జడ్పీటీసీ తుమ్మల హరిబాబు, ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ లావుడియా లక్ష్మీ జోగానాయక్, ఎంపీటీసీ ఆలూరి శ్రీనివాస్ రావు, సింగర్ సునీత, కుటుంబ సభ్యులు రామకృష్ణ, రవికాంత్, సుధారాణి పాల్గొన్నారు.

# అమెరికాలో ఆత్మీయ సమావేశంలో నాయిని

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
విదేశీ పర్యటనలో భాగంగా సోమవారం అమెరికాలోని టాక్సాస్, డల్లాస్ నగరాల్లో కాంగ్రెస్ శ్రేణులు, మిత్రులు, శ్రేయోభిలాషులతో ఆత్మీయ సమ్మేళనంలో హన్మకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.





# భవన నిర్మాణ పనులను ప్రారంబించిన జీఎం

**భూపాలపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త**
భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి కాలరీస్ ఎస్టీ అసోసియేషన్ భవన నిర్మాణ పనుల కోసం సోమవారం జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు ప్రారంభించారు. పట్టణంలో ఎస్టీ అసోసియేషన్ భవన నిర్మాణ పనుల కోసం రూ. 5 లక్షల నిధులను సింగరేణి యాజమాన్యం కేటాయించగా అట్టి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు రామలింగం, జ్యోతి, రమేష్‌బాబు, అజ్మీర తుకారాం, శ్యాంప్రసాద్, నాయకులు మోహన్, హేమానాయక్, గోపినాథ్, రాములు పాల్గొన్నారు.

## మల్లన్నను దర్శించుకున్న దేవాదాయశాఖ ఈఈ

**ఐనవోలు, నవంబర్ 21, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జునస్వామి వారిని సోమవారం దేవాదాయ ధర్మదాయశాఖ చీఫ్ ఈఈ సీతారాములుతో పాటు డిప్యూటీ ఇంజనీర్ రమేష్ కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దేవాదాయశాఖ అధికారులను ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. సా ్వమివారిని దర్శించుకున్నాక అర్చకులు శేషవస్త్రాలు బహుకరించి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ వీరచందర్‌రావు ఉన్నారు.



# వరంగల్ వార్త

## నాయి బ్రహ్మణ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి కృషి



**వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని**

**పోచమ్మమైదాన్, నవంబర్ 21, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం 500/82 వరంగల్ నగర అధ్యక్షులు ఎలకంటి సతీష్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను నాయి బ్రాహ్మణ దీర్ఘకాలిక సమస్యలు, కమ్యూనిటీ హాల్ అలాగే పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వివరించగా ఆయన అందుకు సానుకూలంగా స్పందించి త్వరలోనే కమ్యూనిటీ హాల్ అలాగే పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వివరించగా ఆయన అందుకు సానుకూలంగా స్పందించి త్వరలోనే కమ్యూనిటీ హాల్, సంఘంలోని నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను కూడా ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా నాయి బ్రాహ్మణ సోదరులకు 57 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ మంజూరుకాని వారికి నగర కమిటీ వారికి తెలియజేస్తే వారికి కూడా పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని అలాగే ఖాళీ స్థలం ఉన్న వారికి రూ. 3లక్షల పథకం కూడా త్వరలో అమలు చేస్తామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ఏరియా కమిటీ అధ్యక్షులు, నాయి బ్రాహ్మణ అధికార ప్రతినిధి సింగారపు రమేష్, ఉపాధ్యక్షులు మడిపల్లి దశరథం, ముఖ్య నాయకులు మామిడాల బాలు ఏరియా అధ్యక్షులు సమ్మెట వేణు, ఒల్లాజి సాంబమూర్తి, కొలిపాక వేణు, మడిపల్లి నాగరాజు, ఎనగందుల వేణు, నాగవెల్లి శ్యాం పాల్గొన్నారు.

## వరి దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**నడికూడ, ప్రభాతవార్త:**

నడికూడ మండలంలోని కంఠాత్మకూర్, నడికూడ, వరికోల్ గ్రామాల్లో సొసైటి ఆద్వర్యంలో, ముస్త్యాలపల్లి గ్రామంలో ఐకేపి ఆద్వర్యంలో వరి దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాలకు ఎంపిపి మచ్చ అనసూర్య, జెడ్పిటిసి కొడెపాల సుమలత హాజరయి ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిదులుగా సొసైటి చైర్మన్ లింగమూర్తి, వైస్ ఎంపిపి చందా కుమారస్వామి, గ్రామాల సర్పంచ్‌లు బొట్ల సంధ్య, రేకుల సతీష్, సాదు నిర్మల, ఎంపిటిసీలు అప్పం చేరాలు, రాజు ,మాదారం సీఈవో షర్ఫొద్దిన్, ఏపిఎమ్ రమాదేవి, సర్పంచ్‌ల ఫోరం అద్యక్షుడు సాంబశివరెడ్డి, నాయకులు జయపాల్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## పెరుకవాడలో పర్యటించిన ఎమ్మెల్యే నన్నపునేని

### గడపగడపకూ ఎమ్మెల్యేకు ఘనస్వాగతం

### ఎమ్మెల్యే కృషితో అద్భుతంగా మారినపెరుకవాడ వీధులు



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 33వ డివిజన్‌లోని పెరుకవాడలో రోడ్లు పూర్తి అయిన సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ స్థానిక కార్పోరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్‌తో కలిసి కాలనీలో పూర్తయిన సీసీ రోడ్లను పరిశీలిస్తూ క్షేత్రస్థాయిలో డివిజన్‌లో పర్యటించగా స్థానిక మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా స్థానిక యువకులు గజమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెరుకవాడ తను పుట్టి పెరిగిన వాడను అద్భుతంగా అభివృద్ధి చేయడం తన అదృష్టంగా భావిస్తున్నాని ఆయన తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సీఎం కేసీఆర్ నాయకత్వంలో, మంత్రి కేటీఆర్ నేతృత్వంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుంచుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్‌దిడ్డి కుమారస్వామి, అధికారులు, డివిజన్‌ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈవో కార్యాలయం పరిశీలన

**ఐనవోలు, ప్రభాతవార్త**

ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీమల్లికార్జునస్వామి దేవాలయం ఆవరణంలో నూతనంగా నిరి ్మస్తున్న కార్యనిర్వాహణాధికారి కార్యాలయ పనులను సోమవారం దేవాదాయ ధర్మదాయశాఖ చీఫ్ ఈఈ సీతారాములు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర సమీపిస్తున్న తరుణంలో త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ రమేష్‌బాబు, అసిస్టెంట్ ఇంజనీర్ వీరచందర్‌రావు, ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.



## ధరణి సమస్యలను పరిష్కరించండి : చుక్కయ్య

### తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా



**ఐనవోలు, నవంబర్ 21, ప్రభాతవార్త**

ధరణిలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత కిసాన్ సభ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చుక్కయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కయ్య పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా మండల వ్యాప్తంగా రైతుల భూ సమస్యలు పూర్తిస్థాయిలో పరిషా ్కరం కాకపోవడంతో పాటు అవకతవకలు జరిగి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2017 సంవత్సరం ఎల్ ఆర్‌యుపిలో అక్రమంగా పట్టాలు చేసుకున్న వారిని తొలగించి నిజమైన రైతులకు విచారణ చేసి యుద్ధప్రాతిపదికన పట్టాపాసు పుస్తకాలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తహశీల్దార్ డిజిటల్ సైన్ పెండింగ్‌లో ఉన్న వాటిని తక్షణమే పరిష్కరించాలన్నారు. భూ సమస్యల కరప్షన్ మాన్యువల్ తహశీల్దార్‌కు అప్పగిస్తే 90శాతం పరిషా ్కరం అవుతాయన్నారు. రైతుల సమస్యలు పరిష్కారం కాని పక్షన పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ రాజేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బండి పర్వతాలు, సిపిఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య, రైతు సంఘ మండల నాయకులు మడిగే నాగరాజు, మేకిరి మోహన్‌రావు, గుండెకారి మహేందర్, నారాయణరెడ్డి, కనకటి శంకర్‌రెడ్డి, యాకయ్య, ఉప్పలయ్య, సత్యనారాయణరెడ్డి, కొండ ఉప్పలయ్య, కొమురయ్య, భాస్కర్, నల్లబెట్ల రాజు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ ఆధ్వర్యంలో ప్రజలకు ప్లాట్లు ఇప్పిస్తాం

### సీపీఐ రాష్ట్ర నాయకులు

**ఎల్కతుర్తి, నవంబర్ 21, ప్రభాతవార్త**

మండలంలోని సూరారం గ్రామ శివారులో ఉన్న 51 ఎకరాల ప్రభుత్వ భూమిలో ప్రజలకోసం నాలుగు రోజుల నుంచి నివాసం లేని కూలీలు రైతులు శిఖంలో పిచ్చి మొక్కలను తొలగించి గుడిసెలు వేసుకుంటున్నారు. ఈసందర్భంగా నాయకులు జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి ఆదరి శ్రీనివాస్ ఉట్కూరి రాములు. మాట్లాడుతూ ఇళ్లు లేని పేద రైతులకు సర్వే నెం. 566లో గుడిసెలు వేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆదరి శ్రీనివాస్ కర్రె బిక్షపతితో పాటు కర్రె లక్ష్మణ్ పట్నం స్వామిరావు నిమ్మల మనోహర్ భాషబోయిన సంతోష్ సంకీర్తన ఓదెలు శనిగరం రాజకొమురయ్య మర్రి విజయ్ సూర మొగిలి తదితరులు పాల్గొన్నారు.



## పేదల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

### ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు

**ఐనవోలు, ప్రభాతవార్త**

పేదల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అసంక్రమిత వ్యాధుల మందుల కిట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు హాజరై 1100 బ్యాగులను ప్రజలకు అందజేశారు. షుగర్, బిపి బి కాంప్లెక్స్ మాత్రలను బ్యాగులో పెట్టి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాటా ్లడారు. సంక్షేమ పథకాల అమలుతో పాటు ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా టిఆర్‌ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్ను కుమారస్వామి, ఎంపీటీసీ కొత్తూరి కల్పన మధుకర్, ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్, మండల వైద్యాధికారి శ్రీనివాస్‌రావు, హెచ్‌ఈవో రాజేంద్ర ప్రసాద్, సిహెచ్‌వో సునంద, ఫార్మసిస్ట్ స్వరూప, ఎల్‌టి భాస్కర్, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.






## మహాశివునికి రుద్రాభిషేకం.. శివుడికి అన్నపూజ

*రఘునాథపల్లి, నవంబరు21 ప్రభాతవార్త :*
మండలకేంద్రమైన రఘునాథపల్లిలో గల శ్రీమహదేవస్వామి దేవాలయంలో కార్తీకమాసం చివరి సోమవారం మహాశివుడికి అభిషేకాలు, అన్నపూజ జరిపారు. ఆలయ అర్చకులు పిండిప్రోలు శ్రీనివాసశర్మ ప్రత్యేకంగా పూజలు వైభవంగా నిర్వహించారు. శివోహం.. నామస్మరణలు జరిగాయి. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై శివుడిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా శివనామస్మరణతో ఆలయప్రాంగణం మార్మోగింది. తమ ఇష్టదైవమైన మహాశివున్ని కుంకుమ పూజ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వివిధ ఆలయాల్లో కార్తిక మాసం సందడి సందడి నెలకొంది. కార్తీక మాసం దీపాల వెలుగులతో ఆలయాలు కళకళలాడాయి. మహిళల పెద్దఎత్తున కార్తీక దీపాలు వెలిగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల ఉపేందర్‌గుప్తా రేణుక దంపతులు, మంచాల ఉపేందర్ సూర్యకళ, మంచిన కవిత వినయ్‌కుమార్, లగిశెట్టి లింగయ్య మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్ ద్వారానే ముదిరాజుల ఆర్థికాభివృద్ధి

*బచ్చన్నపేట, నవంబరు21 ప్రభాతవార్త :*
సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారానే ముదిరాజులు ఆర్థిక అభివృద్ధి చెందారని ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు



అన్నారు. ప్రపంచ మత్స్యకార్మిక దినోత్సవం సందర్భంగా కట్కూరు గ్రామంతోపాటు వీఎస్ఆర్‌నగర్, మత్స్యశాఖ సహకార సంఘం సభ్యులు ముదిరాజ్‌సంఘం సభ్యులు జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో కట్కూరు గ్రామసర్పంచ్ ముసిని సునితరాజు, వీఎస్ఆర్‌నగర్‌సర్పంచ్ కోనేటి స్వామి, కట్కూరు గ్రామ మత్స్యశాఖ సంఘం అధ్యక్షుడు గొడుగు రాజనర్సయ్య, ఉపాధ్యక్షుడు గంజి గోపాల్, కార్యదర్శి రెడ్డెం విదేయ్ కుమార్, డైరెక్టర్లు రెడ్డబోయిన అశోక్, గొడుగు లక్ష్మీనారాయణ, ఏదుసత్య నారాయణ, రెడ్డెం బాలరాజు, బోయిని సిద్దిమల్లు, బొయిని సిద్ధిరాజు కులసంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వృద్ధ మహిళలకు మఫ్లర్ల పంపిణీ

*లింగాలఘణపురం, నవంబరు21 ప్రభాతవార్త :*
చలి ఎక్కువగా ఉన్నందున ఈ చలినుంచి రక్షించుకునేందుకు పేద మహిళ వృద్దులకు ఎంతో కొంత ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో కళ్లెం గ్రామసర్పంచ్ వృద్ధ మహిళలకు మఫ్లర్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారికి 300 వరకు మఫ్లర్లను తెప్పించి పేద వారైన వృద్ధ మహిళలకు సోమవారం వాటిని కళ్లెం గ్రామ హెల్త్ సెంటర్ వద్ద అందించారు. ఈసందర్భంగా మహిళ వృద్ధులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు.



## ఐలమ్మ పేరుతో మ్యూజియం ఏర్పాటు చేయాలి

### -బెంగళూరు రచయిత్రి కె.శాంతికుమారి

*పాలకుర్తి, నవంబరు21 ప్రభాతవార్త :*
వీరనారి ఐలమ్మ పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలకుర్తిలో ప్రత్యేకంగా మ్యూజియం ఏర్పాటు చేయాలని బెంగళూరుకు చెందిన ప్రముఖ రచయిత్రి, ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఐఎఫ్‌డబ్ల్యుజె జాతీయ ఉపాధ్యక్షురాలు కె.శాంతికుమారి అన్నారు. సోమవారం పాలకుర్తిలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ ఇంటిని సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను వేసిన పుస్తకంలో వీరనారిఐలమ్మ, మల్లు స్వరాజ్యం, మోటూరు ఉదయం, సుందరయ్య గురించి ప్రత్యేకంగా రాసానని, ఐలమ్మ పోరాటం నిత్యస్ఫూర్తి దాయకమన్నారు. ఆమె గురించి భవిష్యత్ తరాలకు తెలిసేందుకు పాలకుర్తిలో మ్యూజియం ఏర్పాటు అవసరం అన్నారు. ఐలమ్మ గురించి సమగ్రంగా పుస్తకం రావాల్సిన అవసరం ఉందని, ఐలమ్మ పుస్తకానికి కేంద్ర సాహిత్య అవార్డు ఎందుకు రాలేదని ఆమె అన్నారు. మామిండ్ల రమేష్ రాజా రాసిన విప్లవమూర్తి పుస్తకానికి కేంద్ర సాహిత్య అవార్డు రావాల్సి ఉండేదని, పుస్తకం చిన్నదా పెద్దదా అని చూడకుండా అవార్డు ఇవ్వాలని, 2015లోపుస్తకం తీసుకవచినచనట్లు రమేష్‌రాజా ఆమెకు తెలిపారు. జర్నలిస్టులందరికి కన్నడ తరహాలో 15వేలు ప్రతినెల పెన్షన్ ఇవ్వాలని, అక్కడ పెన్షన్ కమిటీ సభ్యురాలుగా ఉండి పోరాడి పెన్షన్ సాధించానని ఆమె తెలిపారు. జర్నలిస్టు చనిపోయాక ఐదులక్షలు ఇవ్వడం కాదని, బతికుండగానే ప్రతినెల పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని, ప్రతీ జర్నలిస్టుకు ఇంటిని నిర్మాణం చేసి ఇవ్వాలని అందుకు ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి విప్లవమూర్తి ఐలమ్మ పుస్తక రచయిత మామిండ్ల రమేష్‌రాజా, ఐలమ్మ వారసులు మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం, చిట్యాల సంపత్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు పాపయ్య పాల్గొన్నారు.



## తెలంగాణలో ముదిరాజులకు స్థానం కల్పించాలి

*జనగామ టౌన్, నవంబరు21 ప్రభాతవార్త :*
ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా జనగామ మేప ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక బతుకమ్మ కుంట మైదానంలో భారీ ఎత్తున చేప చిత్రాన్ని వేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లానాయకులతో పాటు మేప జనగామ నాయకులు డాక్టర్ మాచర్ల బిక్షపతి ముదిరాజ్ హాజరై మాట్లా డుతూ రాష్ట్రంలోఅత్యధిక ఓటుబ్యాంకు కలిగినటువంటి జాతి ముదిరాజ్ అని జనాభాలో 14శాతం ముదిరాజులు కలిగినటువంటి తెలంగాణలో ముదిరా జులకు స్థానం కల్పించాలని, ముదిరాజ్ మత్స్యకార్మికులకు ప్రభుత్వం ద్వారా లభించే అన్ని అవకాశాలను అందించాలని తద్వారా ముదిరాజ్ జాతి అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని కోరారు. అదేవిధంగా దేశ జీడీపీలో 2శాతం జీడీపీ కేవలం ఫిషరీస్ మీదనే రావడం జరుగుతుందని, కావున మత్స్యరంగం మీద ఆధారపడిన ఎంతోమందికి న్యాయం జరిగేలా చూడాలని దేశ, రాష్ట్ర ప్రభుత్వాలను ఈసందర్భంగా కోరారు. కార్యక్రమంలో ఇట్టబోయిన శ్రీనివాస్, పిట్టలకుమార్, కీర్తి వీరేందర్, పెండెల శ్రీనివాస్, పిట్టలసత్యం, తుపాకుల రాములు, పిట్టలసురేష్, కాగితాల అజయ్‌కుమార్, మామిండ్ల భాస్కర్, మామిండ్ల అంజయ్య, శానబోయిన మహిపాల్, కోట వినోద్ పాల్గొన్నారు.







## ముదిరాజుల హక్కుల కొరకు ఐక్యంగా పోరాడాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు21 ప్రభాతవార్త :*
ముదిరాజులు తమ హక్కుల సాధనకై ఐక్యంగా పోరాడాలని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు నీల వెంకటేశ్వర్లు ముదిరాజ్ కోరారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని ఇప్పగూడెం గ్రామంలోని కమ్యునిటి హాలువద్ద ముదిరాజ్ మహాసభ జెండాను సోమవారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు అన్నెపు రమేష్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా మహాసభ మండల అధ్యక్షులు నీల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. ముందుగా ప్రమాదవశాత్తు మృతిచెందిన మత్స్య సొసైటీ సభ్యులకు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అదేవిధంగా మత్స్యసొసైటీ అధ్యక్షునితోపాటు మాజీ అధ్యక్షులను కార్యదర్శులను, మండల అధ్యక్షుడు వెంకటేశ్వరున్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల నాయకులు బూర్ల ఉప్పలయ్య, సొసైటీ ఉపాధ్యక్షులు లింగనబోయిన వీరస్వామి, ప్రధాన కార్యదర్శి పిట్టల నరేందర్, డైరెక్టర్లు వనరాయుడు, లింగనబోయిన శేఖర్, తొడెంగల మల్లయ్య, అన్నెపు వీరమల్లు, వార్డుసభ్యులు లింగనబోయిన శ్రీనివాస్, గొడుగు రాజు, మాజీ అధ్యక్షులు అలువాల నర్సయ్య, ఎర్రన్నా, పెదాపురం, యాతం చేరాలు పాల్గొన్నారు.




## దివ్యాంగుల క్రీడలు విజయవంతం చేయాలి

*పాలకుర్తి, నవంబరు21 ప్రభాతవార్త :*
ఈనెల 23, 24వ తేదీలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలో జరిగే దివ్యాంగుల జిల్లాస్థాయి క్రీడలను ప్రభుత్వం నిర్వహిస్తుందని, వీటిని జయప్రదం చేయాలని దయన్న దివ్యాంగుల సేవాసమితి పాలకుర్తి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య కోరారు. సోమవారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలోని దివ్యాంగులు జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని, ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ క్రీడలలో విజేతలకు డిసెంబరు 3న జిల్లా ప్రభుత్వ యంత్రాంగం బహుమతులు అందచేస్తుందని తెలిపారు. సమావేశంలో సంఘం నాయకులు గాదరి యాదగిరి, బొంకూరి ఉప్పలయ్య, మద్దికుంట్ల స్వామి, వెంకన్న, బిక్కు, కుమారస్వామి, సంధ్య పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*రఘునాథపల్లి, నవంబరు21 ప్రభాతవార్త :*
రఘునాథపల్లి మండల ప్రజలు,యువకులు ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఎన్.వీరేందర్ తెలిపారు. సోమవారం మండలకేంద్రంలో సాయంత్రం ఆయన ప్రజలకు సైబర్‌నేరాలపట్ల అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొత్తవారు కనిపిస్తే 100ఫోన్‌చేసి సమాచారం అందించాలని తెలిపారు. గ్రామంలో సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకుని దొంగతనాలను నిర్మూలించుకోవాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే 1930నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ యుగేందర్, గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమమే టిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

**-పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంత కుమార్**

**-కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**-పిఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

*మహాముత్తారం, నవంబర్ 21, ప్రభాతవార్త*

ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన ధాన్యం సేకరణ మండలంలో జోరుగా సురువైంది. ఇప్పటికే మండలంలోని ఆయా గ్రామాల్లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఛైర్మన్ సోమ శాంత కుమార్ తెలిపారు. దీంతో మండలంలో ధాన్యం సేకరణ ప్రక్రియ ఊపందుకుందని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కల్గకుండా గ్రామ స్థాయిలోనే ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కేంద్రాలను ప్రారంభిస్తూ ముందుకు సాగడం జరుగుతుందన్నారు. సోమవారం మండలకేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఛైర్మన్ సోమ శాంతకుమార్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంత కుమార్ మాట్లాడుతూ.. అన్నదాల



సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, రైతు పండించిన ప్రతి గింజనూ మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతుల సంక్షేమానికి సిఎం కేసిఆర్ అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని తెలిపారు. రైతులు అమ్ముకున్న ధాన్యం డబ్బులను నేరుగా సంబంధిత రైతు ఖాతాల్లోనే జమ అవుతాయన్నారు. కేంద్రప్రభుత్వం తెలంగాణపై కక్ష పూరితంగా వ్యవహరిస్తోందన్నారు. ఈకార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు మార్క రాము, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రాధారపు స్వామి, డైరెక్టర్‌లు చిన్న రాజయ్య, సిఈఓ శ్రీధర్, సిబ్బంది శ్రీనివాస్, హమాలీలు, రైతులు పాల్గొన్నారు.




## అసత్యపు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు

**-యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి విక్రమ్**

*కాటారం, నవంబర్ 21, ప్రభాతవార్త*



గత రెండు, మూడు రోజులుగా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వారి సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబులపై ఏదో పేరులేని పేపర్లతో ఎడిటింగ్ చేస్తూ వస్తున్న అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్ సోమవారం తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గంలో ప్రజాదరణ కోల్పోతున్నాం అనే భయంతోనే అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో శ్రీధర్‌బాబు, శ్రీనుబాబు ప్రజాసేవలో, అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుంటారని తెలిపారు. ఇలాంటి బురదజల్లే కార్యక్రమాలు చేస్తే చూస్తు ఊరుకునేది లేదని, రానున్న రోజుల్లో ప్రజలే గట్టి బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

## సమర్థవంతంగా మహిళా గ్రామకమిటీల పూర్తి

**-పూర్తిస్థాయి నివేదికను అందజేసిన మండల అధ్యక్షురాలు రమాదేవి**

**-గ్రామాల్లో టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి**

**-నియోజకవర్గంలోనే మహాముత్తారం మండలం ముందంజ**

**-అభినందించిన టిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధు**

*మహాముత్తారం, నవంబర్ 21, ప్రభాతవార్త*



మండలంలో సమర్థవంతంగా మహిళా గ్రామ కమిటీలను పూర్తి చేసి అందుకు సంబంధించిన పూఇరతన స్థాయి నివేదికను శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు కార్యాలయంలో అందజేసినట్లు టిఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి తెలిపారు. మంథని నియోజకవర్గంలోనే మహాముత్తారం మండలంలో మహిళ గ్రామ కమిటీలను ముందస్తుగా వేసి కమిటీలను పూర్తి చేయడం పట్ల మండల మహిళ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవిని పుట్ట మధు అభినందించినట్లు వెల్లడించారు. గ్రామ మహిళ కమటీలను వేయడంలో సహకరించిన టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు, యూత్ అధ్యక్షుడు జైపాల్ నాయక్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, గ్రామశాఖ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఎంపిటీసీలు, కార్యవర్గ సభ్యులకు, టిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మండల మహిళ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి ప్రకటించారు.

## ముదిరాజ్‌లకు చేయూతనిస్తున్న తెలంగాణ ప్రభుత్వం

*కాటారం, నవంబర్ 21, ప్రభాతవార్త*

ముదిరాజ్‌లకు తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ అండగా ఉంటున్నారని టిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్ అన్నారు. ముదిరాజ్ మహసభ ఆవిర్భావ దినోత్సవం, మత్స్యశాఖ దినోత్సవంను సోమవారం ముదిరాజ్ కులసంఘ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి, టిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుండి ముదిరాజ్‌లను గుర్తించి చేప పిల్లల పంపిణీ, టూవీలర్స్ బండ్లు, ఫోర్ వీలర్స్ బండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో అధిక జనాభ కలిగి ఉన్న ముదిరాజ్ కులస్థులు రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం వారిని ముదిరాజ్ కుల సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సభ నిర్వాహకులు అట్టెం రమేష్, ముదిరాజ్ జిల్లా నాయకులు, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, జోడు శ్రీనివాస్, కిష్టస్వామి, ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.



## భూమిని కేటాయించి డబుల్ బెడ్‌రూం మంజూరు చేయాలి

**-బిఎస్‌పి జిల్లా ఆర్గనేజేషన్ సెక్రటరీ బొడ్డు రాజ్‌కుమార్**

**-కాటారంలో తహశీల్దార్ శ్రీనివాసరావుకు వినతి**

*కాటారం, నవంబర్ 21, ప్రభాతవార్త*



ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన గుంట భూమి కూడా లేని నిరుపేదలను గుర్తించి భూమిని కేటాయించి డబుల్ బెడ్‌రూం మంజూరు చేయాలని కోరుతూ బిఎస్‌పి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం కాటారం తహశీల్దార్ తిప్పర్తి శ్రీనివాసరావుకు బిఎస్‌పి నాయకులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జ్ కందుగుల రాజన్న, బిఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షుడు రామిళ్ల రాకేష్, కాటారం మండల కన్వీనర్ ఎండి మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములపై గ్రామ సభ

*పలిమెల, నవంబర్ 21, ప్రభాతవార్త*

పలిమెల మండలంలోని బోడాయిగూడెం ఆవాస గ్రామంలో పోడు భూములపై అధికారులు సోమవారం గ్రామసభను నిర్వహించారు. ఈసమావేశంలో మొత్తం దరఖాస్తులు 78 రాగా అందులో 26మంది సాగులో ఉన్నారని గుర్తించినట్లు తెలిపారు. ఏడుగురు 2005కంటే ముందు నుంచి సాగులో ఉన్నారని తెలిపారు. ఈవిషయంలో ఎవరికైనా సందేహాలు ఉంటే డివిజనల్ కమిటీకి అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈసమావేశంలో సర్పంచ్ జవ్వాజి పుష్పలత, ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి, ఎస్ఐ అరుణ్, ఎఫ్ఎస్ఓ రాజేందర్, కమిటీ సభ్యులు సూదుల శంకరయ్య, పెద్ది బాపు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల ముదిరాజ్ మహసభ ఆవిర్భావ వేడుకలు

*గణపురం, నవంబర్ 21, ప్రభాతవార్త*

గణపురం మండలకేంద్రంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ, తెలంగాణ ముదిరాజ్ మహసభ ఆవిర్భావం వేడుకలను ముదిరాజ్ మహసభ మండల అధ్యక్షులు బోయిని సాంభయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకల సందర్భంగా బోయిని సాంభయ్య ముదిరాజ్ నాయకులతో కలిసి ప్రధాన రహదారిపై జెండా ఆవిష్కరించారు. జిల్లా ఉపాధ్యక్షులు చాడ కిష్టస్వామి, మత్స్యశాఖ ఛైర్మన్ మునిగాల రమేష్, ఉపసర్పంచ్‌లు మలవేణి రవి, ఆకుల తిరుపతి, పల్లవేణి కృష్ణ, మాల రమేష్, అల్లం రవీందర్, బొల్ల బాలకృష్ణ, కట్ల మల్లయ్య, తేలు రాంచందర్, నీరటి దేవేందర్, మల్లవేని సారంగం, పాల్గొన్నారు.

# రాజు కుటుంబానికి నష్టపరిహారం చెల్లించండి

**-కలెక్టర్‌కు వినతిని అందించిన సంఘాల నాయకులు**

*మహాముత్తారం, నవంబర్ 21, ప్రభాతవార్త*

మహాముత్తారం మండలం దొబ్బలపాడు మోడల్ పాఠశాలలో వంట మనిషిగా పని చేస్తున్న జరుపుల రాజు మృతి చెందగా కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా రూ.50లక్షల నష్టపరిహారం, ఇంటిలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు అజ్మీర పూల్‌సింగ్ నాయక్, ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బచ్చల ఎర్రయ్య, మాలభేరి రాష్ట్ర కన్వీనర్ పీక కిరణ్, బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ జగన్ నాయక్, రాజు కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈనెల



7న పాఠశాల ప్రిన్సిపాల్ నాగరాజు, సులోచన, ప్రభాకర్ మానసికంగా హింసించడం వల్ల జరుపుల రాజు ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో పురుగుల మందు త్రాగగా 10రాత్రి ఎంజిఎం ఆసుపత్రిలో మృతి చెందడం జరిగిందని తెలిపారు. దీంతో లంబాడి హక్కుల పోరాట సమితి, మాలభేరి నాయకుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఈనెల 12న మృతదేహాన్ని మోడల్ స్కూల్ ముందు పెట్టి ధర్నా నిర్వహించారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తామని, ఉద్యోగం ఇస్తామని, హింసించిన వారిని సస్పెండ్ చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ధర్నాను విరమించు కోగా కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్‌ను కలిసి రాజు కుటుంబానికి న్యాయం చేయాలని వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.

# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## పిహెచ్‌సిని తనిఖీ చేసిన ఎంపిపి

భూపాలపల్లి రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త



భూపాలపల్లి పిహెచ్‌సిని సోమవారం ఎంపిపి మందల లావణ్య విద్యాసాగర్‌రెడ్డి తనిఖీ చేశారు. పట్టణంలోని పిహెచ్‌సిని ఎంపిడివో అనిల్‌కుమార్‌తో కలిసి తనిఖీ చేసి రికార్డులను పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సూపరెండెంట్ రవీందర్, కొంపల్లి, గొల్లబుద్దారం ఎంపిటిసిలు సుధాదేవేందర్, బొడ్డు సమ్మయ్య, టిఆర్ఎస్ నాయకులు లక్కాకుల శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి పాల్గొన్నారు.

## కారుణ్య నియామక పత్రాల పంపిణీ

భూపాలపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలో కారుణ్య నియామకం ద్వారా ఎంపికైన వారికి సోమవారం సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు ఉత్తర్వుల కాపీలను అందజేశారు. సింగరేణి జీఎం కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో జీఎం శ్రీనివాసరావు ఎనిమిది మందికి ఉత్తర్వులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారాం, ఎస్ఓటుజిఎం విజయప్రసాద్, అధికారులు రామలింగం, జోతి, శివకేశవరావు, సురేఖ, శ్యాంప్రసాద్, సంజీవరావు, యూనియన్ నాయకులు కొక్కుల తిరుపతి, మోటపలుకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24న దివ్యాంగులకు క్రీడలు

కోల్‌బెల్ట్, నవంబర్ 21, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా దివ్యాంగులకు ఈనెల 24న క్రీడలు నిర్వహించటం జరుగుతుందని జిల్లా సంక్షేమాధికారి సామ్యూల్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకొని ఈనెల 24న పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పలు పోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు ఆధార్‌కార్డుతో పాటు సదరం, స్టడీ సర్టిఫికెట్‌లను తీసుకొని హాజరు కావాలని, పేర్లను 9652311804, 9949424725 నెంబర్‌లో నమోదు చేసుకోవాలని కోరారు.

## 24న వక్తృత్వ పోటీలు

చిట్యాల, నవంబర్ 21, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలుపరిచిన దినోత్సవం సందర్భంగా ఈనెల 24న విద్యార్థులకు మండల స్థాయి వక్తృత్వ పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఏవైఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పుల్ల మల్లయ్య తెలిపారు. మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పోటీలు నిర్వహించబడుతాయని, ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రాముఖ్యత అనే అంశంపై పోటీలు నిర్వహించబడుతాయని, విజేతలకు నగదు బహుమతి అందజేయడం జరుగుతుందని చెప్పారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్సీ పరామర్శ

భూపాలపల్లి రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త

భూపాలపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పలు కుటుంబాలను సోమవారం ఎంఎల్‌సి సిరికొండ మధుసూదనాచారి పరామర్శించారు. మండలంలోని కొంపల్లి గ్రామంలో వంగ నర్సమ్మ, ఒరుగంటి ఎల్లమ్మ, గొర్లవీడులో గుర్రం మల్లయ్య, కొటం నర్సయ్య, కొటం స్వామి, వజినేపల్లిలో నక్క శంకరయ్య, తాళ్లపల్లి కేదారమ్మ కుటుంబాలను మధుసూదనాచారి పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎంఎల్‌సి వెంట నాయకులు చల్లూరి సమ్మయ్య, సుంకరి కిరణ్, తాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన సిరికొండ

**-అభయమిచ్చిన ఎమ్మెల్సీ సిరికొండ**

రేగొండ, నవంబర్ 21, ప్రభాతవార్త



ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన మండలంలోని పలు గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాలను మాజీ శాసన సభాధిపతి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పరామర్శించారు. మడలంలోని గోరికొత్తపల్లి గ్రామానికి చెందిన రావర్ల సమ్మయ్య, ఈర్ల అపర్ణ, జగ్గయ్యపేట గ్రామానికి చెందిన వెంచర్ల వీరమల్లు, బండి రాజమ్మ, రేగొండ గ్రామానికి చెందిన బత్తిని పరుశురాం గౌడ్, భైరగాని లక్ష్మీ, పోచంపల్లి గ్రామానికి చెందిన మడికంటి సుగుణ, కొడవటంచ గ్రామానికి చెందిన పోగు నరసయ్య, వేముల రాజ్యలక్ష్మీ, మడుత్తపల్లి గ్రామానికి చెందిన గాద సమ్మయ్య వివిధ కారణాలతో మృతి చెందగా వారి కుటుంబాలను మధుసూదన చారి పరామర్శించి ఓదార్చారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మడుత్తపల్లి గ్రామంలో సూర వెంకటమ్మ, సుర చిన్న జోగయ్య, సుర లింగమూర్తి అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి అధైర్యపడొద్దని ధైర్యం చెప్పి ఓదార్చారు. వారి కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు లెంకల రాజిరెడ్డి, మాజీ ఎంపిపి ఈర్ల సదానందం, పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ గోపు భిక్షపతి, జిల్లా నాయకులు గోగుల అశోక్ రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి వావిలాల రమేష్, నాయకులు మడికంటి మహేందర్, ఊకంటి వీరారెడ్డి, సూర నర్సింగ రావు, గుర్రాల సుమన్ రెడ్డి, గోపు రాంరెడ్డి, కట్టంగూరు సుభాష్ రెడ్డి, సోమిరెడ్డి మోహన్‌రావు, సిరంగి వేణు, చిలువేరు ఐలిమల్లు, నడిపెల్లి వెంకట్రావు, అనిల్ బూర్గుల ప్రభాకర్, బింగి భిక్షపతి, పసుల అశోక్, మాడగాని నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు మండల కమిటీ ఎన్నిక

**-మండల అధ్యక్షులుగా కొండ్ర ఓదెలు**

**-గౌరవ మండల అధ్యక్షులుగా బందెల నరేష్**

టేకుమట్ల, నవంబర్ 21, ప్రభాతంవార్త



టేకుమట్ల మండల మాల మహానాడు మండల అధ్యక్షులుగా కొండ్ర ఓదెలు, మండల గౌరవ అధ్యక్షులుగా బందెల నరేష్, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మహానాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా ప్రభాకర్ సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. టేకుమట్ల మండల కేంద్రంలో బందెల నరేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా ప్రభాకర్ మాల ముఖ్యఅతిథిగా హాజరై నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల గౌరవ అధ్యక్షునిగా బందెల నరేష్ మండల అధ్యక్షునిగా కొండ్ర ఓదెలు ఉపఅధ్యక్షునిగా పసరగొండ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా గంధం సురేష్ ప్రచార కార్యదర్శిగా మొగిలి సహాయ కార్యదర్శిగా సోత్కు తిరుపతి కోశాధికారిగా గంపల రాజు, సలహాదారులుగా భూ పల్లి రవీందర్ పొన్నగంటి మొగిలి యూత్ కమిటీ మండల అధ్యక్షునిగా గోక స్వామి ఉపాధ్యక్షునిగా బందెల శ్రావణ్ ప్రధాన కార్యదర్శిగా మహేష్ వీరస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మాజీ జిల్లా అధ్యక్షుడు పసుల అశోక్ మాల మహానాడు నాయకులు స్వామి రమేష్, జితేందర్, మొగిలి అన్ని గ్రామాల మాల మహానాడు కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రికి వినతి పత్రం అందజేసిన నాయకులు

భూపాలపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గౌడ కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం రూ. 25 లక్షలను కేటాయించాలని కోరుతూ ఆ సంఘం నాయకులు సోమవారం తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్రవెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు హన్మకొండలో లెటర్ ప్యాడ్‌ను మంత్రికి అందజేశారు. అనంతరం మంత్రి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా గౌడ సంఘం జిల్లా నాయకులు బుర్ర కుమారస్వామిగౌడ్ మాట్లాడుతూ గౌడల పక్షపాతి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి గౌడ సంఘ భవన నిర్మాణం కోసం రూ. 25 లక్షల లెటర్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, బుర్ర సదానందం, బుర్ర రమేష్, మాటూరు రవీందర్, పెరుమాండ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క సీసీ కెమేరా వంద మందితో సమానం

టేకుమట్ల, నవంబర్ 21, ప్రభాతవార్త



ఒక సీసీ కెమెరా 100 మందితో సమానమని ఎస్సై చల్లా రాజు అన్నారు. సోమవారం టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామంలో సర్పంచ్ చదువు మధుర మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు ఎస్సై చల్లా రాజు ప్రారంభించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో సంభవించే అనేక దొంగతనాలు, మోసాలు, అసాంఘీక కార్యక్రమాలను అరికట్టడం కోసం రాఘవరెడ్డిపేట ప్రధాన కూడలిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్క సిసి కెమెరా వంద మందితో సమానమని సిసి కెమెరాల వందమందితో సమానమని సిసి కెమెరాల సహకారంతో ఎంతటి ఘరానా మోసం అయినా చేదించవచ్చని ఏదైనా దొంగతనం మోసం జరిగినప్పుడు మోసం చేసిన వ్యక్తిని గుర్తుపట్టడానికి నిఘా నేత్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. రాఘవరెడ్డిపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ చదువు మధుర మహేందర్‌రెడ్డి గ్రామస్తుల సహకారంతో సిసి కెమెరాల ఏర్పాటు చేయడం చాలా హర్షించదగ్గ విషయమని సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించి స్థానిక సర్పంచ్ చదువు మధుర మహేందర్ రెడ్డిని గ్రామ ప్రజలను ఎస్సై రాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు బిక్కినేని అనిత సంపత్‌రావు టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలుక మల్లయ్య, వార్డ్ మెంబర్ ఎడ్ల రాజు, టిఆర్ఎస్ నాయకులు పసరగొండ లక్ష్మణ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీసీ కులస్థులు ఐక్యంగా ఉద్యమించాలి

### బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

### 24న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్

### బీసీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్యామ్ యాదవ్

*ములుగు, నవంబర్ 21, ప్రభాతవార్త :*

బీసీ కులస్తులకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని జాతీయ బీసీ సంఘం రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యాం యాదవ్ అధ్యక్షతన సోమవారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జానాభాలో అధిక శాతం ఉన్న బీసీలను అగ్ర కులాలు అణగదొక్కుతున్నాయని ఆవేదన చెందారు. జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో ఈనెల 24 పార్లమెంట్ ముట్టడి చేపట్టనున్నారని, బీసీలకు జానాభా దామాశా ప్రకారం చట్ట సభల్లో రిజర్వేషన్ల కోసం ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. కేంద్రంలో బీసీల మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, జానాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ప్రైవేటు రంగంలో సైతం రిజర్వేషన్‌లు ప్రకటించాలని ఆయన తెలిపారు. బీసీలు ఐక్యంగా ఉండి తమ హక్కులకై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీలకు బీసీ బంధు ప్రకటించాలని, బీసీల సంక్షేమం కోసం కార్పోరేషన్ ద్వారా వంద శాతం సబ్సిడీతో కూడిన రుణాలు అందజేసి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ ములుగు జిల్లా కన్వీనర్‌గా పెట్టెం రాజును, కో కన్వీనర్లుగా తిప్పని క్రిష్ణగౌడ్, కొనుపుల సంపత్ కుమార్ లను నియమించడం జరిగింది. తమ నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్యకు, వర్కింగ్ ప్రసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్‌కు జాతీయ ఉపాధ్యక్షులు మేరుగు బాబు యాదవ్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శి బుట్టి శ్యాం యాదవ్‌కు, మేరుగు శివానంద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ముత్యాల రాజు, జంపాల రవీందర్, దొంగరి మహేందర్, దొమ్మటి రాజు, వేల్పుల సంపత్, పోలు రవి, మునుకుంట్ల మహేశ్, లింగాల పూర్ణ చందర్, ఉష్కమల్ల మహేందర్, బుర్ర వెంకటేశ్ పాల్గొన్నారు.




# పాలంపేటలో ధాన్యం కొనుగోలు

## కేంద్రం ప్రారంభం

### మద్ధతు ధర ఇచ్చేందుకే కొనుగోలు కేంద్రాలు

### కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

### వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య

*వెంకటాపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభానికి స్థానిక సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు మద్ధతు ధర కల్పించేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలలో తాము పండించిన వరిధాన్యం విక్రయించుకోవాలని అన్నారు. ఏ గ్రేడు వరి ధాన్యానికి రూ. 2060 లు, సి గ్రేడు ధాన్యానికి రూ. 2040 లు ప్రభుత్వం మద్ధతు ధర చెల్లిస్తుందని ఆమె అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల కోసం రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నారని ఆమె వివరించారు. కేంద్ర ప్రభుత్వానికి సరైన మద్ధతు ప్రకటించని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ప్రజల పట్ల చిత్తశుద్ధి లేకుండా మాట్లాడుతుందని తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో వెంకటాపూర్ పీఏసీఎస్ చైర్మన్ కాసర్ల కుమారస్వామి, ఆయా గ్రామాల సర్పంచులు మేడబోయిన అశోక్, సొసైటీ డైరెక్టర్లు, సీఈఓ యాసం శంకరయ్య, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, రైతులు, పీఏసీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బండ్లపాడు రైతులకు

# పట్టాలు ఇవ్వాలని ధర్నా

*ములుగు, నవంబర్ 21, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని బండ్లపాడు పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని ములుగు జిల్లా కలెక్టరేట్ ముందు సోమవారం రైతులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం దిగిని సమ్మయ్య అధ్యక్షతన జరుగగా ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజాల బిక్షపతి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండ్లపాడు పోడు రైతులు కొన్నేళ్లుగా సాగుచేసుకుంటున్నారని గతంలో పోడు భూములకు అక్రమ అరెస్టులు, జైలు జీవితం గడిపారని ఆయన తెలిపారు. ఈ భూముల కోసం గతంలో ఎన్నోసార్లు కలెక్టర్‌కు , తహసీల్దార్‌కు, ఫారెస్టు అధికారులకు వినతి పత్రాలు అందించినా ఫలితం లేదని ఆవేదన చెందారు. అర్హులైన నిరుపేదలకు పట్టాలివ్వాలని ఆయన తెలిపారు. ఈ ధర్నాలో నాయకులు బుర్ర సాంబయ్య, దొమ్మటి సదయ్య, రత్నం దామోదర్, సామర్ల బాలరాజ్, రెడ్డి సంపత్, దిగిని సమ్మక్క, పల్లెబోయిన లలిత, గాదె కొమురక్క, ఊరపెద్ది వరలక్ష్మి, పాలకుర్తి సమ్మయ్య, చంద సదానందం, గాదె కుమార్, వేల్పుల ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్సార్‌టిపి ప్రచార రథాన్ని

# ప్రారంభించిన

### ములుగు జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీనివాస్ రెడ్డి

*ములుగు, నవంబర్ 21, ప్రభాతవార్త :*

ఈ నెల 25 నుండి ములుగు జిల్లాలో వైఎస్సార్‌టిపి అధినేత షర్మిలమ్మ చేపట్టనున్న ప్రజా ప్రస్థాన యాత్ర ప్రచార రథాన్ని ములుగు జిల్లా అధ్యక్షులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి పాలనను మళ్లీ తీసుకురావడం కోసం షర్మిలమ్మ పోరాటం చేస్తుందని అన్నారు. పాదయాత్రలో దళితులు, మైనార్టీలు, మహిళలు, విద్యార్థులు, యువకులు, ఆదివాసీ గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన నాయకులు అన్న తిరుపతి, నాయకులు ఎండీ.ఖాదర్, ఏషిక బిక్షపతి, మెట్టు సురేష్, కొండబోయిన దిలీప్, బల్ల ప్రతాప్, అకాశ్ తదితరులు పాల్గొన్నారు.






# సాంబయ్య మరణం తీరనిలోటు

### రూ.14 వేలు అందించిన మిత్ర బృందం

*ములుగు, నవంబర్ 21, ప్రభాతవార్త :*

ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామానికి చెందిన సోమల్ల సాంబయ్య అకాల మరణం చెందడం తీరని లోటని ఆర్టీ జూనియర్ కళాశాల ములుగు మిత్ర బృందం అన్నారు. సాంబయ్య దశదిన కర్మకుఉ మిత్రులు హాజరై నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి తోటి స్నేహితులు రూ. 14 వేలు అందజేసి వారి దాతృత్వం చాటుకున్నారు. ఆర్టీ కాలేజి మిత్ర బృందం నల్లబెల్లి సాంబయ్య పటేల్, ఎండీ. సిరాజ్, సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, రేగులపాటి అశోక్, లింగస్వామి, వసంతరావు, కరణ్ సింగ్, ఈర్షద్ అహ్మద్, రామ్ గౌడ్, సానికొమ్ము శ్రీకాంత్ రెడ్డి, ఎండీ. అల్లిపాషాలు ఆర్థిక సహాయం అందించారు. మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.



# ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో

# ఐటీడీఏ ముట్టడికి యత్నం

### పోలీస్ పహారలో ఐటీడీఏ

### పీవోకు వినతిపత్రం అందజేసిన ఆదివాసీ నాయకులు

*ఏటూర్‌నాగారం, నవంబర్ 21, ప్రభాతవార్త:*

ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం ఐటీడీఏ ముట్టడికి యత్నం చేయగా పోలీసులు భారీగా మోహరించి ఆదివాసీ నాయకులను అరెస్టు చేసి ఐటీడీఏ వద్ద సీఐ రాజు, ఎస్ఐ రమేష్ ల ఆధ్వర్యంలో భారీ బందో బస్తే ఏర్పాటు చేశారు. సోమవారం ఐటీడీఏ దిగ్భంధానికి సిద్దమవుతున్నారన్న సమాచారంతో పోలీసులు ముందస్తు చర్యగా భారీ బందోబస్తే ఏర్పాటు చేశారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో గిరిజనేతరుల నియామకాన్ని నిరసిస్తూ గత 25 రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు పూనెం శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదివాసీ హక్కులను అధికారులు నర్వీర్యం చేస్తున్నారని మండి పడ్డారు. ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో గిరిజనేతరులకు కల్పించిన ఉద్యోగాలను తక్షణమే రద్దు పరిచి అర్హులైన ఆదివాసీ నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు వినతులతో కూడిన వినతిపత్రాన్ని పీవో అంకిత్‌కు అందజేశారు. పోడు భూములకు 2006 చట్ట ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని జీవో ఎంఎస్ 3 ని పటిష్టంగా అమలు చేయాలని, 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఐటీడీఏలో దీర్ఘకాలిక ఉద్యోగులను బధిలీ చేయాలని, ఆశ్రమ పాఠశాలలోని డైలీ వైజ్ వర్కర్లను క్రమ బద్ధీకరించాలని కోరారు. ఆశ్రమ వసతి గృహాలలో ఏఎ న్‌ఎంలను తక్షణమే నియమించాలని, అర్హులైన వారందరికీ ఉద్యోగాల కోసం ఏజెన్సీ సర్టిఫికెట్లను అందజేయాలని కోరుతూ పలు వినతులతో కూడిన వినతిపత్రాన్ని పీవోకు అందజేశారు. ఈ సందర్భంగా పీవో అ ంకిత్ మాట్లాడుతూ నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు, రాష్ట్ర కార్యదర్శి పాండు హేమసుందర్, ములుగు జిల్లా కన్వీనర్ పర్సిక సతీష్, దాసరి రాజేశ్వరరావు , తాటి సుధాకర్, పూనెం జనార్ధన్, నూపా నాగేశ్వరరావు, బోదె బోయిన సురేష్, ఆదివాసీ మహిళా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షురాలు బోదె బోయిన స్వాతి, చేళ్ల సమంతకమణి, కొప్పుల సరిత, పాయం భారతి, సోలం అరుణకుమారి, రామలక్ష్మి, రమాదేవి, ప్రమీల, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో ధరఖాస్తులను పరిశీలించాలి

*మహబూబాబాద్, నవంబర్ 21, ప్రభాతవార్త:*

ప్రజలు తమ సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ ఇచ్చిన ధరఖాస్తులను సంబంధిత శాఖాధికారులు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్‌తో కలిసి ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించారు. కురవి మండలంలోని రాజోలు గ్రామ శివారు పోలెంపల్లి తండాకు చెందిన బదావత్ రజిత డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మాణానికి మంజూరై ఉందని, తనకు రావల్సిన నిధులను మంజూరు చేయాలని కోరారు. నెల్లికుదురు ప్రభుత్వ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న కె. కృష్ణారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ వాలంటరీ రిటైర్మెంట్‌కు ఇచ్చిన ధరఖాస్తును త్వరగా పరిశీలించి అమలు చేయాలని కోరారు. పెదవంగర మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన నిమ్మల మమత కోవిడ్ కారణంగా బ్రతుకు తెరువు లేక గ్రామానికి తిరిగివచ్చిన తనకున్న భూమిలో వ్యవసాయం చేసుకుందామంటే కొంతమంది తన భూమిని ఆక్రమించుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తనకు న్యాయం చేయాలని కోరారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు ఈదులపూసపల్లి ప్రాంతానికి చెందిన పిట్టల సురేష్ తన కూతురు పుట్టుకతోనే దివ్యాంగురాలని ప్రభుత్వం ద్వారా అందచేసే వికలాంగుల ఫించన్ ఇప్పించాలని కోరారు. కురవి మండలం, నేరడ గ్రామ శివారు చిమ్లా తండకు చెందిన బానోత్ రాంజీ తన కూతురైన రాధిక వికలాంగురాలని శరీరం సహకరించక ఇబ్బందులకు గురవుతుందని బ్యాటరీ ట్రైసైకిల్ ఇప్పించాలని కోరారు.



## ముదిరాజులను బిసి-ఎ లోకి మార్చాలి

**- తెలంగాణ ముదిరాజు మహాసభ జిల్లా అధ్యక్షులు చిల్ల సహదేవ్**

*మహబూబాబాద్, నవంబర్ 21, ప్రభాతవార్త:*

రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ముదిరాజులను బిసి-ఎ లోకి మార్చే ప్రక్రియను బిసి కమీషన్ ద్వారా చేపట్టాలని తెలంగాణ ముదిరాజు మహాసభ జిల్లా అధ్యక్షులు చిల్ల సహదేవ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వివేకానంద సెంటర్లో ప్రపంచ మత్స్యకారుల, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన సూచనల మేరకు ప్రభుత్వం ముదిరాజులను బిసి-ఎ లోకి మార్చే ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాట భాస్కర్, పెద్ది సైదులు, నాగేశ్వరరావు, గుండా వెంకన్న, పిడుగు వెంకన్న, చిట్టెబోయిన వెంకన్న, అప్పనబోయిన విద్యాసాగర్, సింగల్ అశోక్, వద్ది సురేష్, నాగరాజు, కృష్ణ, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సమస్యలపై పట్టింపు లేని సర్పంచ్

**- సర్వ సభ్య సమావేశానికి వచ్చి వెనుదిరిగిన ఉపసర్పంచ్**

*దంతాలపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త:*

గ్రామాభివృద్ధికి తన వంతు బాధ్యతగా పని చేస్తానని గత గ్రామ పంచాయితీ ఎన్నికలలో సర్పంచ్‌గా ఎన్నికైన గుగులోతు నెహ్రూనాయక్ ప్రతి మూడు నెలలకొకసారి గ్రామ సమస్యల పరిష్కారం కోసం పాలక మండలి సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటుచేయాల్సి ఉండగా అందుకు సమావేశం నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఉపసర్పంచ్ డొనికెన జ్యోతి అన్నారు. సోమవారం మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామ పంచా యితీ పాలకమండలి సభ నిర్వహించాల్సి ఉండగా అందుకు సర్పంచు హాజ రు కాకపోవడంతో పాలకమండలి సభ్యులతో పాటు ఉపసర్పంచ్ గ్రామ పంచాయితీ కార్యాలయం నుండి వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మారగాని వెంకన్న, మొగలగాని యాకయ్యతో పాటు మిగతా సభ్యులు, గ్రామ పంచాయితీ కార్యదర్శి మల్లిఖార్జున్, పాల్గొన్నారు.



## పాఠశాల అభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర కీలకం

**- మండల విద్యాధికారి జి. రాములు**

*నెల్లికుదురు, నవంబర్ 21, ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతోనే అభివృద్ధి జరుగుతుందని మండల విద్యాధికారి జి. రాములు అన్నారు. సోమవారం మండలంలోని రామన్నగూడెం ప్రభుత్వ పాఠశాలకు కలర్ టివిని కంపెనీ ప్రతినిధులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు పాఠశాలకు అందించి పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటను వేసే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. లింగమూర్తి, సర్పంచ్ కాశమల్ల పద్మ సాయిలు, గ్రామపంచాయితీ కార్యదర్శి రాజమణి, ఉపాధ్యాయులు బాలు, బుచ్చిరామయ్య, యాదగిరి, రాంబాబు, రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంటు మార్చ్‌ని జయప్రదం చేయాలి

*బయ్యారం, నవంబర్ 21, ప్రభాతవార్త:*

ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, భగత్‌సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ డేను అమలుచేయాలని కోరుతూ సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుండి బయ్యారం, గూడూరు, కొత్తగూడ మండలాల వరకు 50 మంది విద్యార్థులతో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మగ్గం లోకేష్, వెలుగు శ్రావణ్‌లు మాట్లాడుతూ ఈ నెల 25న ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఛలో పార్లమెంట్ మార్చ్‌కు పిలుపునివ్వడం జరిగిందని, శీతాకాల పార్లమెంటు సమావేశంలో విభజన హక్కు ప్రకారం బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుచేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమైఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ రవీందర్, నాయకులు వెంకటేష్, వికాస్, సతీష్, ఉదయ్, ప్రేమ్, పవన్, శరత్, వేణు, రంజిత్, ప్రణయ్, సిద్దు, ప్రశాంత్, తరుణ్, రాజేష్, వాసు, దేవేందర్, హరీష్, మణికంత, తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## రైతులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

**- ఎంపీపి గుగులోతు అరుణ**

*మరిపెడ, నవంబర్ 21, ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతులందరికీ సంక్షేమ పథకాలు



అమలుచేస్తూ అండగా నిలిచిందని ఎంపీపి గుగులోతు అరుణ రాంబాబు అన్నారు. సోమవారం మండలంలోని తండ ధర్మారం గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన షిరిడి సాయిబాబా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాటాడుతూ రాష్ట్రంలో రైతులను రాజును చేసేందుకు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, రైతుభీమా, రైతు బంధు అమలుచేస్తున్న ఘనత కేసిఆర్‌దేనన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి గుగులోతు వెంకన్న, సర్పంచ్‌లు లక్ష్మి, లక్పతి, ఆనంద్, ఎపిఎం రాములు, పాల్గొన్నారు.

## డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను పరామర్శించిన ముత్యం వెంకటేశ్వర్లు

*మహబూబాబాద్ (చిన్నగూడూరు), నవంబర్ 21, ప్రభాతవార్త:*

ఇటీవల మోకాలు నొప్పికి చికిత్స చేయించుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే



రెడ్యానాయక్‌ను హైద్రాబాద్‌లో తన స్వగృహంలో సోమవారం ముత్యం వెంకటేశ్వర్లు కలిసి పరామర్శించారు. అదేవిధంగా ఎంపీ కవితను కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో చిన్నగూడూరు మండలంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు చెవుల ముత్తయ్య, సర్పంచ్ వెంకట్రాములు, శ్యాంసుందర్ రెడ్డి, మక్క వెంకన్న, వెంకన్న, పాల్గొన్నారు.

## అరుణోదయ రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త:*

ఇటీవల మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య రాష్ట్ర 6వ మహాసభలను నిర్వహించారు. దానిలో భాగంగానే సోమవారం జరిగిన సంఘ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అరుణోదయ రాష్ట్ర నూతన కమిటీని ఎన్నికున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా పి. నాగన్న, ఉపాధ్యక్షులుగా ఉదయగిరి అబ్దుల్, ప్రధాన కార్యదర్శిగా దాసు, సహాయ కార్యదర్శులుగా చిరంజీవీ, సైదులు, కోశాధికారిగా మల్లన్నతో పాటు 12 మంది రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన వారిని కార్యవర్గ సభ్యులుగా మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## ముదిరాజుల సంక్షేమానికి కృషి

కేసముద్రం, నవంబర్ 21, ప్రభాతవార్త

రాష్ట్రంలోని ముదిరాజ్‌ల సంక్షేమం కొరకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, సిఎం కెసిఆర్ నేతృత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా కేసముద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అదేరోజు ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటి వరకు ముదిరాజ్‌ల అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలే కాకుండా భవిశ్యత్‌లో కూడా ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలను తమ ప్రభుత్వం చేపట్టనున్నదన్నారు. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి దుర్గేష్ మాట్లాడుతూ ముదిరాజ్‌ల జీవితాలల్లో ప్రభుత్వం గణనీయమైన మార్పులు తెచ్చిందన్నారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా ప్రతి గ్రామాన ముదిరాజ్ జెండాలన ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఓలం చంద్రమోహన్, జెడ్పీటీసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, ముదిరాజ్‌మహాసభ జిల్లా కార్యదర్శి ఎదబోయిన సూరయ్య, గుండ్లపల్లి శ్రీనివాస్, అరిగే విజేందర్, పిఎసిఎస్ చైర్మన్‌లు పాపారావు, పాల్గొన్నారు.



## బస్సు సర్వీసును పునరుద్ధరించండి

కేసముద్రం, నవంబర్ 21, ప్రభాతవార్త

కేసముద్రం–గూడూరు మధ్య ఆర్టీసి బస్సు సేవలను పునరుద్ధరించాలని తెలంగాణ వాచ్‌డాగ్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్యాల వీరన్న విజ్ఞప్తి చేసారు. ఈమేరకు మహబూబాబాద్ బస్‌డిపో అధికారులకు సోమవారం వినతిపత్రం అందజేసారు. గతంలో కేసముద్రం–గూడూరు మధ్య బస్సు సౌకర్యాన్ని కొనసాగించిన ఆర్టీసి అధికారులు ఆదాయం రావడం లేదన్న నెపంతో అర్థాంతరంగా నిలిపివేసారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం పెరిగిన జనాభా అవసరాల ధృష్ట్యా బస్సు సర్వీసును పునరుద్ధరించాలని కోరారు. వ్యవసాయమార్కెట్ కేంద్రంగా ఉన్న కేసముద్రంకు గూడూరు నుండే కాకుండా ఆ పరిసర గ్రామాల నుండి కూడా ప్రజలు రాకపోకలు కొనసాగిస్తారని, బస్సు సౌకర్యం లేక ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీనిని ధృష్టిలో ఉంచుకొని మహబూబాబాద్ నుండి కంబాలపల్లి మీదుగా గూడూరుకు నడుపుతున్న సర్వీసుల్లో కొన్నింటిని కేసముద్రం మీదుగా మళ్లించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో హరిదాసు ప్రభాకర్, గద్దోజు నరసింహాచారి, నరేష్ ఉన్నారు.



## గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా తెరాస ప్రభుత్వం పనిచేస్తుంది

గార్ల, నవంబర్21 ప్రభాతవార్త:

గ్రామాలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్ తండాలను గ్రామపంచాయితీలగా చేసి వాటి అభ్యున్నతికి పాటుపడుతున్నారని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బాణోత్ హరిసింగ్ అన్నారు. మండల పరిధిలోని చిన్నకిష్టాపురం పంచాయితీ సర్వన్‌తండా గ్రామంలో సోమవారం పంచాయితీరాజ్ ఇంజనీరు విభాగం 5లక్షల నిధులతో చేపట్టిన అంతర్గత సిసిరోడ్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని సర్పంచ్ గంగావత్ రుక్మిణి హరికిషన్, ఎంపిటిసి ఆలోత్ పరంగన్ చేతుల మీదుగా నిర్మాణ పనులను ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వాల హయాంలో మంచినీరు, సరియైన రోడ్ల వసతి, సక్రమంగా నాణ్యమైన విద్యుత్ లేక రైతులు, ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కోనేవారన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో తండాలు గ్రామపంచాయితీలు మారడం ఒకపద్దతిలో క్రమంగా వాటర్‌ట్యాంకులను నిర్మించి స్వచ్ఛమైన మిషన్‌భగీరధ మంచినీటిని అందించడం, కోతలేని నాణ్యమైన నిరంతర విద్యుత్ రైతులకు ఉచితంగా అందిస్తు మట్టిరోడ్లను సిమెంట్ రోడ్లగా మారుస్తు గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి జరుగుతుందన్నారు. అభివృద్ధి నిధులను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వాన్ని సహకరించాలని కోరారు. సిసిరోడ్ పనులలో నాణ్యతాప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో చిన్నకిష్టాపురం సర్పంచ్ గంగావత్ రుక్మిణి హరికిషన్, ఎంపిటిసి ఆలోత్ పరేంగన్, టిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, గార్లఎంపిటిసి1 శీలంశెట్టి రమేష్, మండల కోఆప్షన్ సభ్యులు ఖధీర్‌బాబా, సర్పంచ్‌ల సంఘం అద్యక్షులు ధరావత్ సక్రు, నాయకులు మాళోత్ రమేష్, ఇంజనీరింగ్ విభాగం డిఈ అరవింద్‌బాబు, వార్డుసభ్యులు, పంచాయితీ కార్యదర్శి సరిత, గ్రామపెద్దలు, తదితరులున్నారు.



## మహిళల అభ్యున్నతియే లక్ష్యంగా నిరంతర కృషి

గార్ల, నవంబర్21 ప్రభాతవార్త:

మహిళల హక్కుల సాధనకోసం నిరంతరం పోరాడుతు వారిని చైతన్యం చేస్తు అభ్యున్నతియే లక్ష్యంగా లఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వ) నిరంతరం కృషి చేస్తుందని ఐద్వ రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ అన్నారు. సోమవారం స్థానిక వర్తకసంఘ భవన్‌లో ఏర్పాటు చేసిన ఐద్వ మండల మహసభలో ఆమే ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. తొలుత మండల కేంద్రంలో భారిప్రదర్శన ర్యాలీ నిర్వహించి సంఘంజెండాను సీనియర్ నాయకురాలు కందునూరి అనంతలక్ష్మీ ఎగురవేశారు. ఈసందర్భంగా రాష్ట్రకార్యదర్శి మల్లులక్ష్మీ అమరవీరులకు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఆనాడు గడపదాటని వంటింటికే పరిమితమైన మహిళలు ఈనాడు చైతన్యవంతులై సమాజంలో సమస్యలపై ప్రశ్నించే స్థాయికి చేరుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వాలు స్త్రీలను కేవలం ఓట్లకే పరిమితం చేస్తున్నారని, రాజకీయాల్లో స్త్రీలకు యాభై శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆమే డిమాండ్ చేశారు. పనిచేస్తున్న ప్రదేశాలలో మహిళలపై వేధింపులు ఆగడంలేదని, సమాజంలో మహిళలపై జరుగుతున్న దాఢులు, అత్యాచారాలు, మానసికవేధింపులు, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. భవిష్యత్‌లో ఐద్వఆద్వర్యంలో నిర్వహించే ఉద్యమాలకు మహిళలు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. మల్లెల నాగమణి, నాదెండ్ల శ్రీలత, బుజ్జి, అద్యక్షతవర్గంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్రనాయకులు మాచర్ల భారతి, మెరుగు రమణ, జిల్లా అద్యక్ష, కార్యదర్శులు గాడెపల్లి ప్రమీల, కందునూరి కవిత, మండల నాయకురాలు తాళ్ళపల్లి రమా, అలవాల సత్యవతి, చింత మౌనిక, జవ్వాజి సరోజిని, శోభ, భవాని, వినోద, మాజీఎంపిటిసి వంగూరి పద్మ, వార్డు సభ్యురాలు ఝాన్సి, ఉప్పమ్మ, రేణుక, కళ్యాణి, నాయకురాలు, కందునూరి సుజాత, లక్ష్మీ, ఉమా, ప్రజాసంఘాల నాయకులు కందునూరి శ్రీనివాస్, గిరిప్రసాద్, హరినాయక్, వెంకన్న, వెంకటరెడ్డి, శాంతికుమార్, తదతరులున్నారు.







## నేడు చెకుముకి టాలెంట్ టెస్టు

కేసముద్రం, నవంబర్ 21, ప్రభాతవార్త

మ ండలంలో ఈనెల 22న చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞానవేదిక మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు యాకాంతంగౌడ్, నరేందర్‌గౌడ్‌లు తెలిపారు. జెవివి మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ చెకుముకి టాలెంట్ టెస్టును విలేజి కేసముద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 18 నిర్వహించిన పాఠశాల స్థాయి టెస్టుల్లో మండలంలోని 15 పాఠశాలల నుండి 1210 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. మండలస్థాయి టాలెంట్ టెస్టుకు ప్రతి పాఠశాల నుండి పాల్గొనే విద్యార్థుల బృందాన్ని ఎంపిక చేసి వారి వెంట ఒక సైన్స్ టీచర్‌ను పంపించాలని కోరారు.

## ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధవహించాలి

గార్ల, నవంబర్21 ప్రభాతవార్త:

ప్రస్తుత సమాజంలో ఉరుకులు, పరుగులతో పనిఒత్తిడి భారంతో మానసిక ఆలోచనలతో గడుస్తున్న దినచర్యలలో ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి తప్పని సరిగా అప్పుడప్పుడు ఆరోగ్య పరీక్షలు చేసుకుంటు



పోషక ఆహారం తీసుకుంటు అనారోగ్యం పాలుకాకుండా ప్రత్యేక దృషి సారించాలని మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, మండల హోమియో వైద్యాధికారిణి పోరిక జ్యోతి అన్నారు. ప్రభుత్వ హోమియోవిభాగం ఆద్వర్యంలో సోమవారం స్థానిక మేజర్ పంచాయితీ కార్యాలయ ఆవరణంలో హోమియో ఉచితవైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పాల్గొని వైద్యశిభిరాన్ని ప్రారంభి పర్యవేక్షించారు. ఈసందర్భంగా 215మంది రోగులను పరీక్షించి సంబందిత మందులను ఉచితంగా పంపిణి చేశారు. అన్ని రకాల వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులకు సైతం హోమియోపతి మందులు ఉన్నాయని, ఎలాంటి అనర్ధాలు ఉండవని, అపోహలు చెందకుండా హోమియో వైద్యాన్ని, మందులను వాడి ఆరోగ్యంగా ఉండాలని వైద్యులు సూచించారు. ఉచితహోమియో వైద్యశిభిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని విజయవంతం చేసినందుకు సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కుమారస్వామి, వైద్యసిబ్బంది కల్పనా, స్వరూపరాణి, హెల్త్ సూపర్‌వైజర్ ఇస్మాయిల్‌బేగ్, సిహెచ్‌సి, పిహెచ్‌సి సిబ్బంది, శాంత, సింధు, లక్ష్మీ, వీరేందర్, తదతరులున్నారు.

## మనస్థాపంతో ఉరివేసుకుని పారిశుధ్యకార్మికుడి ఆత్మహత్య

బచ్చన్నపేట, నవంబరు21 ప్రభాతవార్త :

మనస్థాపంతో చెట్టుకు ఉరివేసుకుని పారిశుధ్య కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం జరిగింది. సంఘటనకు సంబంధించిన ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని కేశిరెడ్డపల్లి గ్రామానికిచెదిన గొల్లూరి యాదగిరి(52) పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తు జీవనం కొనసాగిస్తున్నాడని, మనస్థాపానికి గురై చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేస్తు న్నాడని, మృతుడి భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. కాగా, మృతుడికి భార్య లక్ష్మీ, కుమారుడు అనిల్, కుమార్తె అనూష ఉన్నారన్నారు.



# సహకారం ద్వారానే గౌరవం పెరుగుతుంది

## రైతులకు, ప్రజలకు సేవచేసే గొప్ప అవకాశం సహకార బ్యాంకులిస్తాయి

## దళితబంధు మొత్తం డీసీసీబీలో డిపాజిట్ చేయిస్తాను

## గౌరవ వేతనం త్వరలో పెరుగుతుంది.. ప్రోటోకాల్ సమస్య తీరుతుంది

## రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** రైతులు, సేవలకు, సేవ చేసే గొప్ప అవకాశాన్ని సహకార బ్యాంకులు కల్పిస్తాయని, సహకారం చేయడం వల్ల అత్యంత గౌరవం పెరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గతంలో సహకార బ్యాంకులు భవనాల కూలిపోయే పరిస్థితి ఉంది. మూసివేస్తుంటే ఇప్పుడు ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ సహకార భవనాలు అద్భుతమైన ప్రగతి సాధిస్తూ, నూతన భవనాల్లో కొలువుదీరి అద్భుత ప్రగతి సాధిస్తున్నాయన్నారు. ముఖ్యంగా వరంగల్ డిసిసిబికి బెస్ట్ క్రెడిట్ గ్రోత్ అవార్డు రావడం గొప్ప విషయమని ఇందుకు కృషి చేసిన వారందరినీ అభినందిస్తున్నామని చెప్పారు. సహకార బ్యాంకులను మరింత భలోపేతం చేసేందుకు డిపాజిట్లను పెంచుతామని, దళితబందు మొత్తాన్ని డిసిసిబిలో డిపాజిట్ చేసేలా కృషి చేస్తానని హామి ఇచ్చారు. అదేవిధంగా డీసీసీబీ డైరెక్టర్ల వేతనాలు పెంచే ఫైలు సీఎం కేసిఆర్ వద్ద ఉందని, త్వరలోనే వేతనాలు పెరుగుతాయన్నారు. డీసీసీబీ చైర్మన్, డైరెక్టర్ల ప్రోటోకాల్ గురించి కూడా సీఎం కేసిఆర్ సానుకూలంగా ఉన్నారని, అది కూడా జరుగుతుందని తెలిపారు. ఆదివారం హన్మకొండ ఆర్అండ్‌బి గెస్ట్ హౌజ్‌లో జరిగిన వరంగల్ డిసిసిబి ప్రగతి నివేదిక సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా బ్యాంకు సాధించిన అభివృద్ధిని, చేస్తున్న కార్యక్రమాలను, భవిష్యత్ లక్ష్యాలను చైర్మన్ మార్నేని రవీందర్‌రావు వివరించారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధికి కృషి చేసిన చైర్మన్ మార్నేని రవీందర్‌రావు డైరెక్టర్లు, సిబ్బందిని అభినందిస్తున్నామన్నారు. సహకార బ్యాంకింగ్ అంటే అత్తుత్తిది కాదు. గతంలో ఈ వ్యవస్థను కొంత మంది నాశనం చేశారు. కొందరు బాగు చేశారన్నారు. గతంలో నేను కూడా బ్యాంక్ డైరెక్టర్‌గా చేశానన్నారు. నాటి ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు నాకు డీసీసీబీ ఇచ్చారన్నారు. అప్పుడు బ్యాంకు పరిస్థితి ఘోరంగా ఉండేదని, అయితే బ్యాంకును ముందుకు తీసుకెళ్లడం ద్వారా నాకు గౌరవం బాగా పెరిగిందన్నారు. బ్యాంకు పదవి కాలం 3 నుంచి ఐదు ఏళ్లకు పెంచాలని కోరితే ఎన్టీరావుమారావు ఒప్పుకున్నారన్నారు. పెంచిన పదవీకాలం మాకు వర్తించలేదు కానీ, ఆ తర్వాత వచ్చిన వారికి వర్తించిందన్నారు. ప్రతి రైతుకు సాయం చేసే పోస్టు మీదన్నారు. ఈ సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంలో మీ సహకారం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఏటూరునాగరంలో కొత్త బ్రాంచికి మీ సహకారం వల్లే స్థలం వచ్చిందని ప్రస్తుతం భవన నిర్మాణం జరుగుతుందని 1500 కోట్ల టర్నోవర్‌ను 2000 కోట్ల టర్నోవర్ తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో బ్యాంకు వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వరరెడ్డి, సీఈవో సీహెచ్ చిన్నారావు, టిస్కాబ్, న్యాప్ స్కాట్ సీజీఎం కొండూరి రవీందర్‌రావు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరికి ఓటుహక్కు కల్పించాలనే లక్ష్యంతో ముందుకుసాగాలి



**ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :** 18ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటుహక్కు కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు సాగాలని జాయింట్ సీఈవో రవికిరణ్ తెలిపారు. ఇంజనీరింగ్ ఇంటర్మీడియట్, ఫార్మసి, డిగ్రీ కాలేజ్‌లలో స్వీప్ ద్వారా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు ఏర్పాటుచేసి 18సంవత్సరాలు నిండిన విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించి అర్హులైన ప్రతీ ఒక్కరికి ఓటుహక్కుల కల్పించేలా చర్యలు చేపట్టాలని రవికిరణ్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియపై ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో జాయింట్ సీఈవో రవికిరణ్‌తో కలిసి కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సమీక్షించారు. ఈసందర్భంగా సీఈవో రవికిరణ్ ఆన్‌లైన్ ద్వారా ఓటరు నమోదుకు ఆసక్తి చూపేలా అధికారులు కృషిచేయాలన్నారు. ఇందుకు భారత ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను తూచ తప్పక పాటించాలని తెలిపారు. 18ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. ఓటుహక్కు నమోదుతోపాటు మార్పులు, చేర్పులు, సవరణలకు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతీ పోలింగ్ బూతుల పరిధిలో స్పెషల్‌డ్రైవ్ ఏర్పాటుచేసి బీఎల్ఓలు అందుబాటులో ఉంచి దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. 18సంవత్సరాలు నిండిన విద్యార్థిని విద్యార్థులు తమ ఓటును ఆన్‌లైన్‌లో దరఖాస్తు నమోదు చేసుకోవచ్చునని, తద్వారా ఓటర్ ఐడీతో ఆధార్‌కార్డు అనుసంధానం సులభతరం అవుతుందని తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన యువతీ యువకులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తెలిపారు. గతంలో ఓటుహక్కు పొందలేకపోయిన వారు కూడా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఓటరు నమోదు కోసం చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిశీలించాలని, వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో లేకుండా చూడాలని ఆదేశించారు. తక్కువ ఓటర్లు నమోదు చేసుకున్న పోలింగ్ బూత్‌లలో ప్రత్యేక దృష్టి సారించాలని, అర్హులైన వారిని తప్పనిసరిగా ఓటుహక్కును నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించి చైతన్యపరచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందుకు బూత్‌లెవల్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అలాగే ప్రత్యేక ఓటరు నమోదు అవగాహన సదస్సులను ఏర్పాటుచేస్తే అధికంగా ఓటరు నమోదుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. జిల్లాలో ఓటరు నమోదు ప్రక్రియ తీరును అలాగే అవగాహనపై చేపడుతున్న చర్యలపై ఆయన అధికారులను వివరాలు అడిగి జాయింట్ సీఈవో తెలుసుకున్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్‌డీవో పీడీ రాంరెడినడ, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో బ్లాక్‌బెల్ట్, గోల్డ్‌మెడల్ సాధించిన సుమన్



**జఫర్‌గడ్, నవంబరు21 ప్రభాతవార్త :** ఘట్కేసర్ మండల్ అనోజుగూడలో జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా 36వ స్టేట్‌లెవల్ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన జనగామ జిల్లా టెక్నికల్ డైరెక్టర్ జఫర్‌గడ్ మండలం తమ్మడపల్లి జి గ్రామానికి చెందిన ఎల్మకంటి సుమన్ బ్లాక్ బెల్ట్ 3డాన్ జపాన్ డిప్లొమా గోల్డ్ మెడల్ (ఫస్ట్‌ప్రైజ్) సాధించాడు. స్టేట్ లెవల్స్ టోర్నమెంట్‌తో దాదాపు 600మందికిపైగా పాల్గొన్నారు. ఒకే ఒక్కడు ఎల్మకంటి సుమన్ తన గుండెధైర్యం, కండబలం పట్టుదల స్వయంకృషితో పోరాడి ఘనవిజయం సాధించాడు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా చీఫ్ ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్ గోల్డ్‌మెడల్ సాధించిన ఎల్మకంటి సుమన్‌ను అభినందించారు. మరోవిజయం సాధించాలని కోరారు. 2023, జనవర 28న గోవాలో అంతర్జాతీయ టోర్నమెంట్‌కి ఎల్మకంటి సుమన్‌ను ఎంపికచేశారు.

# బంజరుపల్లి పాఠశాల విద్యార్థుల రామప్ప క్షేత్ర పర్యటన

### సింగర్ సునీతతో విద్యార్థుల ఫొటోలు
### మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచన



**వెంకటాపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని బంజరుపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రామప్ప దేవాలయం క్షేత్ర పర్యటనకు వెళ్లారు. రామప్ప దేవాలయం సందర్శన చేసుకొని రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. రామప్ప దేవాలయంలోని అఖండ శిల్ప సంపదను, నంది విగ్రహాన్ని విద్యార్థులు తనవితీరా చూసి సంతోషపడ్డారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ క్షేత్ర పర్యటనలు విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం ద్వారా నేర్చుకోవడానికి కొత్త అవకాశాలు అందిస్తాయని అన్నారు.

సమీపంలో ఉన్న చారిత్రాత్మక కట్టడం, ఇటీవల యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని విద్యార్థులకు చూపించామని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యారాలు మర్రిపల్లి శ్రీలత మాట్లాడుతూ క్షేత్రపర్యటనల ద్వారా తరగతిలో నేర్చుకున్న భావనలను బలోపేతం చేయవచ్చునని ఆమె తెలిపారు. కాగా రామప్ప సందర్శనకు వచ్చిన ప్రముఖ సింగర్ సునితను విద్యార్థులు కలిసిన సందర్భంలో ఆమె విద్యార్థులను మంచిగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రంధాలయంలో వసతులను సింగరేణి సహకారంతో కల్పిస్తాం

**భూపాలపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త**

గ్రందాలయంలో ఉండే పుస్తకాలు చదివితే ప్రపంచంలో ఉండే అన్ని విషయాలను తెలుసుకోగలుగుతామని అందుకే ప్రతి రోజు కొంత సమయంను పుస్తక పఠనం చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. 55వ జాతీయ గ్రందాలయ వారోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని మైనార్టీ జూనియర్ కాలేజీలో జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ అద్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లాకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఆకునూరి నరేష్ సివిల్స్‌లో 150 ర్యాంకు సాధించటం మన జిల్లాకే గర్వకారణమని అన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి ర్యాంకులను సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నూతనంగా ఏర్పడిన భూపాలపల్లి జిల్లాలో గ్రంధాలయం లేనందున పోటీ పరీక్షలకు సిద్ధపడే వారు ఇబ్బందులు పడకుండా సింగరేణి సహకారంతో నాలుగు బ్యారక్స్‌లో గ్రందాలయంను ఏర్పాటు చేయటం జరుగుతుందని అన్నారు. తాత్కాలిక గ్రందాలయంలో పుస్తకాలు, కంప్యూటర్, ప్రోజెక్టర్‌లు, తదితర సౌకర్యాలు కల్పిస్తామన్నారు. నిరుద్యోగులు గ్రందాలయంకు వచ్చి పుస్తక పఠనం చేసి పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. సింగరేణి జీఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రందాలయంలో సదూపాయాలు కల్పించుటకు సింగరేణి సంస్థ తరపున అన్ని సదూపాయాలు కల్పించుటకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో భాగంగా సరస్వతిదేవి చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. వారోత్సవాలను పురస్కరించుకొని ఆటలు, పాటలు, క్విజ్, చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జీఎం బళ్లారి శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, గ్రంధాలయ సంస్థ కార్యదర్శి శ్రీలత, కౌన్సిలర్‌లు సిరుప అనిల్, గండ్ర హరీష్‌రెడ్డి, మాడ హరీష్‌రెడ్డి, ఎండి ఇర్ఫాన్, కమల, రాజ్‌మహ్మద్, పగడాల అయిలయ్య, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

